www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 29- 3- 2025 | సంపుటి : 21 | సంచిక : 192 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాకు

ఏపీ మంత్రి విజ్ఞప్తి

2

మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

థాయిలాండ్, చైనాలోనూ ప్రకంపనలు

తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం

మయన్మార్ త్వరగా కోలుకోవాలి: చంద్రబాబు

బ్యాంకాక్: మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది. ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

భూకంపాలనూ ప్రధాని ఆరా

మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తి పోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమో దైనట్లు వెల్లడించింది. భూ ప్రకంప నలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబం ధించిన వివరాలు ఇంకా తెలియరా లేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూం కంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమో దైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలా జికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగ డంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక

➤ 2వ పేజీలో..

కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు

కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం

5

న్యూఢిల్లీ, (నినాదం): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది.

మరోమారు మోడీ విదేశీ పర్యటన

వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

2

న్యూఢిల్లీ, (నినాదం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది.

ఐఐటీల స్థాపన గొప్ప ముందడుగు

ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి

మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు

మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు.

-చెన్నై, (నినాదం)

కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కలిసి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయనేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎంకు మద్రాస్ ఐఐటీ- విద్యార్థుల నుం చి విశేష స్పందన లభించింది. కార్యక్ర మంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

విజయ్‌కుమార్‌కు ఏసీబీ నోటీసులు..

02

అమరావతి, (నినాదం): వైసీపీ ప్రభుత్వ హయాంలో సాక్షి బ్లూ మీడియాకు దోచిపెట్టిన కేసులో ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే ఈసారి నోటీసులో విచిత్రాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2న గుంటూరు ఏసీబీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు ఏసీబీ అధికారులు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ప్రస్తుత దశలో మిమ్మల్ని అరెస్ట్ చేయబోమని నోటీసులో పేర్కొంది.

వల్లభనేని వంశీకి భారీషాక్

అమరావతి, (నినాదం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

పోలవరాన్ని 72శాతం పూర్తిచేసిన బాబు మిగతా ఎందుకు పూర్తి చేయలేదు

మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, (నినాదం): 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగితా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శుక్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్లు రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడు తుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడు తున్నట్టు ఉందని మంత్రి చెప్పారు. భాక్రా నంగల్, నాగార్జున సాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని

➤ 2వ పేజీలో..

విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, (నినాదం):

బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకా కుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలా గే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

జస్టిస్ వర్మ బదిలీని నోటిపై చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, (నినాదం): పెద్ద ఎత్తున తన నివాసంలో నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిపై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది.

➤ 2వ పేజీలో..

తాగునీటి సరఫరాపై దృష్టి

అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ

అమరావతి, (నినాదం):

ఎండలు దంచి కొడుతున్నాయి.. రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అధికారు లతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహిం చారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావా లని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాలొ న్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. పారిశుధ్యం పైనా ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు.

రబీ కొనుగోళ్ల పై మంత్రి నాదెండ్ల ప్రకటన

➤ 2వ పేజీలో..

విచారణ నిష్పక్షపాతంగా జరిపించండి..

ఏపీ ప్రభుత్వానికి కేటీఆర్ కీలక విజ్ఞప్తి

➤ 2వ పేజీలో..

పోలవరాన్ని 72శాతం పూర్తి చేసిన బాబు..

వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు- అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు- నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు. ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు- అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు

2శాతం డిఎ పెంపు

కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం

న్యూఢిల్లీ, (నినాదం): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటు-ంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారం.. టీడీపీ హై కమాండ్ సీరియస్

అమరావతి, (నినాదం): తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారంపై టీడీపీ హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా ఏపీ రాజకీయాల్లో కొలికపూడి ఎపిసోడ్ చర్చనీయాంశంగా ఉంది. ఈ మేరకు కొలికపూడి నుంచి టీడీపీ హై కమాండ్ వేదిక కోరింది. ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, రీజనల్ కో ఆర్డినేటర్, విజయవాడ ఎంపీ, మరో ముగ్గురిని కలిపి అధిష్ఠానం నివేదిక కోరింది. గత 10 నెలల నుంచి జరిగిన సంఘటనలపై నివేదికలో పేర్కొనాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ రోజు రాత్రికి పార్టీ హైకమాండ్‌కు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఇప్పటికే తిరువూరు టీడీపీ నేత రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే 48 గంటల్లో రాజీనామా చేస్తానని కొలికపూడి శ్రీనివాసరావు అల్టిమేటం జారీచేసిన విషయం తెలిసిందే. రేపు ఉదయంతో 48 గంటల గడువు ముగియనుంది. ఇప్పటికే కొలికపూడి విషయంలో సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఓ మహిళపై కొలికపూడి దాడి చేశారంటూ పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కొలికపూడి ఇచ్చే వివరణను క్రమశిక్షణ కమిటీ బృందం టీడీపీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనుంది. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి

టెక్ పిడుగు అఖిల్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి, (నినాదం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్ ఆకెళ్ల కలిశారు. ఈ సందర్భంగా టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్న అఖిల్‌ను మంత్రి అభినందించారు. ఈరోజు (శుక్రవారం) ఉదయం ఉండవల్లిలోని నివాసంలో తన తండ్రితో కలిసి మంత్రి లోకేష్‌ను అఖిల్ కలుసుకున్నారు. 11 ఏళ్ల అఖిల్ యూకేలో విద్యను అభ్యసిస్తున్నారు. చిన్న వయసులోనే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నాడు అఖిల్. ఈ రంగంలో ఎన్నో మైలురాళ్లను సాధించాడు. అఖిల్‌కు మైక్రోసాఫ్ట్ ధృవీకరించిన అజ్యూర్, డేటా, సెక్యూరిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికేషను పొందారు. యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌లలో చిన్నారి పాల్గొన్నారు. అమరావతిలో జరుగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి కనబర్చడంతో త్వరలోనే కలుస్తానని గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిసిన మంత్రి.. టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నందుకు చిన్నారిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

జస్టిస్ వర్మ బదిలీని నోటిఫై చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, (నినాదం): పెద్ద ఎత్తున తన నివాసంలో నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధన లోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయ మూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అల హాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీ జియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

విచారణ నిష్పక్షపాతంగా జరిపించండి..

ఏపీ ప్రభుత్వానికి కేటీఆర్ కీలక విజ్ఞప్తి

అమరావతి, (నినాదం): పాస్టర్ ప్రవీణ్ మృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంతాపం తెలిపారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతికి తెలియజేశారు. పాస్టర్ మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఏపీ ప్రభుత్వానికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. పాస్టర్ ప్రవీణ్ మృతి ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రవీణ్ మార్చి 25న అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. ఆ రోజు ఉదయం రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళుతుండగా, గుర్తుతెలియని వాహనం ఆయన్ను ఢీకొట్టిందని పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఇది ప్రమాదమని అనుకుంటున్నప్పటికీ.. ఈ ఘటనపై అనేక అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రవీణ్ పగడాల మృతి సాధారణంగా జరిగినే ప్రమాదమేనా.. లేదంటే, పథకం ప్రకారం చేసిన హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరోసారి విజయ్‌కుమార్‌కు ఏసీబీ నోటీసులు..

2024 నవంబర్ 14న అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నమోదైన కేసులో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ సందర్భంగా అవసరమైన డాక్యుమెంట్లు అన్ని తీసుకురావాలని తెలిపింది. ఈసారి విచారణకు రాని పక్షంలో బీఎన్ఎస్ఎస్‌లో సెక్షన్ 35 (6) కింద అరెస్ట్ చేస్తామని ఏసీబీ పేర్కొంది. అయితే విజయ్‌ను అరెస్ట్ చేయబోమంటూ నోటీసులో ఏసీబీ చేర్చిన అంశంపై హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ వరాలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విచారణకు హాజరుకావాలి అని ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. తనకు తీరిక లేదని విజయకుమార్ రెడ్డి డుమ్మా కొట్టిన విషయం తెలిసిందే.కాగా.. జగన్ మీడియాతో పాటు, బ్లూ మీడియాకు నిబంధనలు ఉల్లంఘించి వందల కోట్లు ప్రకటన రూపంలో దోచిపెట్టిన విజయ్ కుమార్‌కు ఇదివరకే ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. ఆయన అందుబాటులో లేకపోవడంతో మెయిల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఏసీబీ విచారణకు మాజీ కమిషనర్ డుమ్మా కొట్టారు. తాను బిజీగా ఉన్నానని.. వీలు చూసుకుని వస్తానంటూ సమాధానమిచ్చారు. అంతేకాకుండా విజయ్‌కుమార్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. తొలిసారి నోటీసులకు విజయ్‌కుమార్ హాజరుకాకపోవడంతో ఏసీబీ మరోసారి ఆయనకు నోటీసులు జారీ చేసింది. పైగా అరెస్ట్ చేయమంటూ కూడా నోటీసులో ఏసీబీ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత మీడియాతో పాటు అనుకూల మీడియాకు కూడా ప్రభుత్వ ప్రకటనల రూపంలో వందల కోట్లు దోచిపెట్టారు విజయ్ కుమార్. దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం .. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే బాధ్యతను ఏసీబీకి అప్పగించింది. దీంతో ఏసీబీ అధికారులు విజయ్‌కుమార్‌పై గుంటూరులో కేసు నమోదు చేయడమే కాకుండా విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. అయితే తొలిసారి నోటీసులకు తనకు తీరిక లేదంటూ సమాధానమిచ్చిన విజయ్‌కుమార్.. ఇప్పుడు ఇచ్చిన నోటీసులకు ఎలా స్పందిస్తారు.. విచారణకు హాజరవుతారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది.

మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

న్యూఢిల్లీ, (నినాదం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్తార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్తార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

న్యూఢిల్లీ, (నినాదం): మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధ తను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు- గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

మయన్మార్ త్వరగా కోలుకోవాలి: చంద్రబాబు

మయన్మార్ భూకంపం పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మయన్మార్ మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మయన్మార్ భూకంపంపై చెన్నై ఐఐటీ కాంక్లేవ్‌లో ఉన్న సమయంలో చంద్రబాబు ఆరా తీశారు. విపత్కర పరిస్థితుల నుంచి మయన్మార్ కోలుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరుకున్నారు.కాగా మయన్మార్‌లో భూకంపం వణకించింది. రిక్టర్ స్కేలుపై7.7 తీవ్రత నమోదు అయింది. మయన్మార్‌తో పాటు థాయిలాండ్ లోనూ రెండు సార్లు భూమి కంపించింది. దీంతో ఆస్పత్రులు, ఐకానిక్ వంతెన, ఎత్తైన ఆలయాలు, గోపురాలు పేకమేడలా కుప్పకూలాయి. ఈ మేరకు 163మంది మృతి చెంది నట్లు తెలుస్తోంది. వందల సంఖ్యలో గాయపడ్డారు. వీరందరిని ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. విషయం తెలుసుకున్న చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మయన్మార్‌లో వణికించిన భూకంపాలు

భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద కార్మికుల ఆందోళన..

. విశాఖ స్టీల్ ప్లాంట్వ ద్ద కాంట్రాక్టు కార్మికులు ఆందోళనకు దిగారు. తమను ఉద్యోగం నుంచి తొలగించేందుకు యాజమాన్యం కుట్ర పన్నుతోందని నిరసన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రధాన కార్యాలయం ముట్టడికి ప్రయత్నం చేశారు. గతంలో 1150 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని గుర్తు చేశారు. మరో 5,500 మందిని తొలగించేందుకు రెడీ అవుతున్నారని ఆరోపించారు. ఈ రోజు వరకూ సమ్మె కొనసాగిస్తామని, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన నేపథ్యంలో తమను కాంట్రాక్టు కార్మికులుగా నియమించారని, జీతాలు సమయానికి ఇవ్వకపోయినా ఏళ్ల తరబడి పని చేశామని కాంట్రాక్టు కార్మికులు అంటున్నారు. స్టీల్ ప్లాంట్‌లో దాదాపు 14 వేల మంది కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నారని, యాజమాన్యం దశల వారీగా తొలగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక ప్రాకేజీ ప్రకటించినా... కొందరు అధికారులు మాత్రం ప్రైవేటీకరణకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని కాంట్రాక్టు కార్మికులు హెచ్చరించారు.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపొద్దు

గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

తాడేపల్లిగూడెం, (నినాదం): ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దని, పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మీ థియేటర్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు.అనంతరం ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలమీద భారాలు మోపాడాన్ని ఆయన ఖండించారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ట్రూఆఫ్ చార్జీలు, సర్దుబాటు- చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని ఆయన అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిధి విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని, దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయిందని ఆయన అన్నారు.టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రబీ కొనుగోళ్ల పై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

అమరావతి, (నినాదం): రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బులు అకౌంట్‌లో వేయడం జరుగుతుందని ఏపీ పౌరసర

సూత్రదారులను వదిలేసి పాత్రదారులపై చర్యలు



- లోక్సత్తా పార్టీ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ వర్మ

అల్వాల్, మార్చి, 28 (నినాదం న్యూస్) : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో న్యాక్ ఇంజనీర్స్ సస్పెన్షన్ను స్వాగతిస్తున్నాము గత కొంతకాలంగా అల్వాల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలు చెక్కు పడతాదని ఆశించటం లేదని ఎందుకంటే సూత్రధారులను వదిలేసి పాత్రధారులపై చర్యలు సరిపోవని తెలంగాణ లోక్సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస వర్మ అన్నారు. అల్వాల్ పరిధిలో జరుగుతున్న అక్రమసిల్లార్లపై, షెడ్లు, పై స్థాయి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ న్యాక్ ఇంజనీర్స్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు పై కూడా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పత్రికా ముఖంగా కోరారు

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

మల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్) : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మల్లాపూర్ ఎస్సై రాజు సూచించారు. మల్లాపూర్ మండలం ఎస్సై రాజు ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో సైబర్ నేరాలపై , గంజాయి నిర్మూలన, పోలీస్ యొక్క చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ బారినపడి డబ్బులు పోయినట్టు అయితే వెంటనే 1930 కి కాల్ చేసి కేసు నమోదు చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, ఎలాంటి బెట్టింగ్ కు, చెడు వ్యసనాలకు ఆకర్షితులు అవకుండా కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ హెడ్ కానిస్టేబుల్ నరసింగారావు, కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్, నరేందర్, ప్రజలు పాల్గొన్నారు

ఆనంద్ బాగ్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని హుండీ లెక్కింపు

అల్వాల్, మార్చి 28 (నినాదం న్యూస్) : మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి వెంకన్న సమక్షం లో గురువారం లెక్కించగా 2,42,230(రెండు లక్షల నలభై రెండువేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) ఈ యొక్క ఆదాయం 43రోజులకు గాను వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణు గోపాలా చార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ ధర్మ కర్తలు రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్,హేమంత్ కుమార్, గణేష్(కన్న), వి.రవీంద్ర రెడ్డి, పద్మావతి గౌడ్, అనితయాదవ్, మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సత్యనారాయణ, భక్తులు సురేష్ కుమార్ సింగ్, సూర్యకుమారి, రాధ, మల్లాది రామకృష్ణ, టి మధుసూదన్ రావు, కె వి ఎస్ ప్రసాద్, గిరిధర్ రావ్, వరలక్ష్మి గుప్తా, సుధాదేశాయి, తదితర భక్తులు పాల్గొన్నారు.

ఇంటి నుండి అలిగి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి

జవహర్ నగర్ మార్చి 28 (నినాదం న్యూస్) : పెళ్లి విషయమై కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంటి నుండి అలిగి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ మహంకాళి టెంపుల్ దగ్గర వడ్డేపల్లి పుష్ప తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నారు. ఈనెల 27వ తేదీన రాత్రి 7 గంటల ప్రాంతంలో తన చిన్న కుమారుడు వడ్డేపల్లి సాయి పవన్ (27) సంవత్సరాలు. పెళ్లి విషయమై కుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగాడు. అనంతరం సాయి పవన్ తన మొబైల్ ఫోన్ ని ఇంటి దగ్గరే వదిలి ఇంటి నుండి కోపంతో వెళ్లిపోయాడు. తిరిగి సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోయేసరికి తల్లి ఆందోళనలతో చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. తల్లి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

- బీఆర్ఎస్ నాయకుడు కండె సుధాకర్

భీమదేవరపల్లి మార్చి 28(నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నయని, ఎండిన పంటలకు నష్టపరి హారం చెల్లించి రైతులు ఆదుకోవాలని టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కండే సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వంగర గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించా రు. చెరువులు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బావులలో,బోర్లలో నీరు లేక వరి సాగు చేసిన రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. మండలంలోని వంగర గ్రామంలో చాలా మంది రైతులు వరి సాగు చేశారు. ఎండలు ముదరడంతో బావిలో నీరు తగ్గి వరి పంటకు నీరు అందక ఎండిపోయింది. దీంతో వరి చేనును పశువులకు మేతగా పెడుతున్నట్టు తెలిపారు. పంటలు ఎండుతున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు తీసుకొచ్చి వరి పంట సాగు చేస్తే సాగు నీరు అందక చేతికి అందం వచ్చిన పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.గౌరవెల్లి ప్రాజెక్ట్ కెనాల్ సర్వే వంగర చుట్టూ పక్క గ్రామాల నుండి వెళ్ళింది,కానీ పక్కనే ఉన్న వంగర గ్రామ పంట పొలాలకు నీళ్లు అందడం లేదన్నాడు.ఎండిన పంటలకు ఎకరానికి 40 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎండిపోతున్న పంట పొలాలకు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల మార్చి 28(నినాదం న్యూస్) : పేదింటి ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలతో ఎంతో చేయూతనందిస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో చేవెళ్ల మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన. 81,09,396/- రూపాయలు ఎనభైఒకటిలక్షల తొమ్మిదివేల మూడువందల తొంభైఆరు విలువ గల 81 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 29,79,000 రూపాయలు ఇరవైతొమ్మిదిలక్షల డెబ్భైతొమ్మిదివేలు విలువ గల 62 ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లి కానీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందని అన్నారు. మహిళలు ఈ డబ్బును వృధా చేసుకోకుండా అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. మహిళల కోసం మహిళల అభివృద్ధి సంక్షేమ కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను వాళ్ళు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్

దేవర వెంకటరెడ్డి, ముడిమేల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి సున్నపు వసంతం బలవంత్ రెడ్డి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి టిపిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మధుసూదన్ రెడ్డి మల్లేష్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ గోపాల్ రెడ్డి కేసరం శ్రీనివాస్ పడాల రాములు మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ సమస్యలు అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీగణేష్

- సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్స్ బస్తీ వాసుల కృతజ్ఞతలు

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,మార్చి28,(నినాదం న్యూస్): కంటోన్మెంట్ నియోజకవర్గంలో సివిల్ ఏవియేషన్, డిఫెన్స్ లాండ్స్ లో నివాసం ఉంటున్న వివిధ బస్తీల ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి కృతజ్ఞతలు చెప్పారు. తమ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తినందుకు ఆయనను పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కలిసి ఘనంగా సన్మానించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని సివిల్ ఏవియేషన్ డిఫెన్స్ లాండ్స్ లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా తమ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, తమ సొంత ఇంటి కల నెరవేర్చాలని, తమకు మౌలిక వసతులు కల్పించాలని, కనీసం టాయ్‌లెట్లు ఏర్పాటు చేసి గౌరవంగా బతికే అవకాశం కల్పించాలని ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది నాయకులకు మొర పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. శ్రీగణేష్ గతం నుండి సమస్యలను పట్టించుకోవడమే కాకుండా అసెంబ్లీలో తమ సమస్యలను లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారని, ఎమ్మెల్యే అవకముందు నుంచి కూడా ఆయన తమ సమస్యల మీద పోరాడుతున్నారని మహిళలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ లోని సివిల్ ఏవియేషన్ డిఫెన్స్ లాండ్ లను కేంద్ర ప్రభుత్వంతో బదలాయించుకొని అక్కడ నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, ఆప్రక్రియ ఆలస్యమైన నేపథ్యం లో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయలు కల్పించాలని

ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో ప్రభుత్వానికి విజప్తి చేశారు. కంటోన్మెంట్ ప్రజలు ఆశీర్వదించి తమను ఎమ్మెల్యే చేయడం వల్లనే వారి తరపున పోరాడగలుగుతున్నానని వారి సమస్యల పరిష్కారం దిశగా పనిచేయడమే తన లక్ష్యం అన్నారు. వారి తరపున మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పేదలకు ఏ సమస్య ఉన్నా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వారి సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ లోని వివిధ వార్డులకు చెందిన పలు బస్తీల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- శాసనసభ్యులు కాలే యాదయ్య.
- కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చేవెళ్ల మార్చి28(నినాదం న్యూస్): మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 35,04,060/- (రూపాయలు ముప్పైబదులక్షల నాలుగువేలఅరవై) విలువ గల 35 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిని చేశారు. అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన రూ.18,43,000/- రూపాయలు పద్దెనిమిదిలక్షల నలభైమూడువేలు విలువ గల 42 సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభివృద్ధి సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా స్వయం సహాయ సంఘాలలో రుణాలు, వంటి అనేక పథకాల ద్వారా మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ మాజీ ఎంపిటిసి పాండు యాదవ్, చెన్నయ్య బేగరి ఆంజనేయులు శేఖర్ ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో అన్వర్ మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అమీన్‌పూర్ మున్సిపాలిటీ

- ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం
- గంగా, జమున, తెహజీబ్ తెలంగాణా సంస్కృతి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాట సునీత రాజేష్ గౌడ్
- కాట సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు

జిన్నారం పటాన్ చెరు మార్చి 28 (నినాదం న్యూస్) : అమీన్ పూర్ మున్సిపాలిటీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని అమీన్ పూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సునీత రాజేష్ గౌడ్ అన్నారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తు న్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని శుక్రవారం అమీన్ పూర్ మున్సిపాలిటీలో కాట సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ప్రపంచంలోనే భారతదేశం విభిన్నమైనదని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాణిక్ యాదవ్, ఆసిఫ్, బాబా, రవి కిరణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Unity Small Finance Bank Limited
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098
UNITY Small Finance Bank

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహితలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహితలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహితకు/ సహ-రుణగ్రహితలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహితను/ సహ రుణగ్రహితలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం
1. అనిల్ కుమార్ ట్రెడర్స్ 2. ఎ. అనిల్ కుమార్, 3. ఎ. ప్రవంతి రుణ ఖాతా నెంబర్‌లు : USFBHYDLOAN000005008200 & USFBHYDMSME000002158 స్వాధీనతా రకము : లాంఛనప్రాయంగా, స్వాధీనత తేది : 27.03.2025	డిమాండ్ నోటీసు తేది : 09.01.2025 తేది : 09.01.2025 నాటికి రూ.81,49,150.91 (రూపాయలు ఎనభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల ఒక వంద యాభై ఒక్కటి మరియు పైసలు తొంభై ఒకటి- మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు.

తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామపంచాయతీ దమ్మాయిగూడ హెచ్/ఓ నాగారం గ్రామంలో గల సర్వే నెం.411లో 195 చ.గ.ల భూమి విస్తీర్ణం సవరించిన ఫ్లాట్ నెం.25ఎ (పాత నెం.34)లపై ఇం.నెం.8-187 (పాత నెం.8-32/11) గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు : (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు : సవరించిన ఫ్లాట్ నెం.2 (పాత ఫ్లాట్ నెం.30 భాగము & 31 భాగము), పడమర : 25' వెడల్పు రోడ్, ఉత్తరం : సవరించిన ఫ్లాట్ నెం.26 (పాత ఫ్లాట్ నెం.33), దక్షిణం : సవరించిన ఫ్లాట్ నెం.25 (పాత ఫ్లాట్ నెం.35).

తేది: 29/03/2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

Bank of India Relationship beyond banking
ఖైరతాబాద్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.వి. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 23300449, టెలి ఫ్యాక్స్: 23321594

స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.12.2024** ప్రకారము రుణగ్రహీతలు **శ్రీ రవీంద్ర వర్మ పెన్మత్స,** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రమంజిల్ కాలనీ వద్ద మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15 కలిగిన ఆవరణలోని ఒక భాగంలో ఉన్న కాంపెక్స్ నందు 40 చ.గ॥ల అవిభాజ్యవాటాతోపాటు "సందేష్ అపార్ట్‌మెంట్ నందు 800 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. 1గా గల మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15/ఎఫ్-1 వారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణము క్రింద **రూ. 32,80,057.82 ప్లస్ 29.12.2024 నుండి @9.50%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

శ్రీ రవీంద్ర వర్మ పెన్మత్స, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 25 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

శ్రీ రవీంద్ర వర్మ పెన్మత్స, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రమంజిల్ కాలనీ వద్ద మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15 కలిగిన ఆవరణలోని ఒక భాగంలో ఉన్న కాంపెక్స్ నందు 40 చ.గ॥ల అవిభాజ్యవాటాతోపాటు "సందేష్ అపార్ట్‌మెంట్ నందు 800 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. 1గా గల మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15/ఎఫ్-1 లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 32,80,057.82 ప్లస్ 29.12.2024 నుండి @9.50%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ:
శ్రీ పెన్మత్స రవీంద్ర వర్మ పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, ఎర్రమంజిల్ కాలనీ వద్ద మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15 కలిగిన ఆవరణలోని ఒక భాగంలో ఉన్న కాంపెక్స్ నందు 40 చ.గ॥ల అవిభాజ్యవాటాతోపాటు "సందేష్ అపార్ట్‌మెంట్ నందు 800 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. 1గా గల మున్సిపల్ నెం. 6-3-252/ఎ/15/ఎఫ్-1 యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: స్టైయిర్‌కేస్ మరియు ఫ్లాట్ నెం. 2, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.

తేది: 25.03.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI
ఖైరతాబాద్ బ్రాంచ్,
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.వి.బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924

స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.12.2024** ప్రకారము రుణగ్రహీతలు **శ్రీ చల్లా నవీన్,** ఎస్.ఆర్.ఓ. రి

నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావు లేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరి కలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికార పక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్షణ ఎక్కువ. సిద్దాంత నిబద్ధత లకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్దాంతం ఇది. ఈ సిద్దాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రదర్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్దాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంట నడుస్తారు.

మోడీ, రాహుల్ విదేశీ పర్యటనలు

వచ్చే నెలలో ప్రధాని థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడిరచింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు.

థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

మరోమారు రాహుల్ అమెరికా పర్యటన వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడిరచినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంత మాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండిరచింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడిరది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

బ్యాంకాక్, నినాదం:

మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడిరచింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడిరచింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. మ 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా

థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటు చేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి.

మార్చి 29... మంగళ్ పాండే
బ్రిటీష్ సైనికాధికారిని కాల్చి చంపిన రోజు

బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన

తొలి సైనికుడు మంగళ్ పాండే

బ్రిటిష్ రాచరిక నిరంకుశ పాలనను, పక్షపాత ధోరణిని, పంటి బిగువున భరిస్తూ, ఎదురించలేక, తలవంచుకుని బానిసలుగా బతుకుతున్న భారతీయుల నిస్సత్తువకు నూతన శక్తిని ప్రసాదించి, ఆలోచనలను స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వైపుకు మళ్లించిన స్వేచ్ఛా ప్రియుడు మంగళ్ పాండే. మూడు పదుల వయసు చూడకుండానే ప్రాణ త్యాగానికి సిద్ధపడి, ఉరి కంబాన్ని ముద్దాడిన యువ కిషోరం పాండే.1857 నాటికి యావద్భారతాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్న బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించి . ఆ కొసలో సిపాయిల తిరుగుబాటుగా చరిత్ర పుటల్లో నిలిచిన. ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంకు బీజం వేసి, ధిక్కార స్వరాన్ని వినిపించి, సంగ్రామానికి మీసాన్ని మెలితిప్పి, చావు తప్పదని తెలిసి, మొక్కవోని ధైర్య సాహసాలను ప్రదర్శించి, భారత జాతికి మార్గదర్శకునిగా నిలిచిన మేరు నగ ధీరుడు మంగళ్ పాండే.

1857, మార్చి 29... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మరచి పోలేని దినం. ప్రాణాలను పణం గా పెట్టి, బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడుగా మంగళ్ పాండే చరిత్ర పుటల్లో చేరిన రోజు.

బెంగాల్ నేటివ్ ఇన్ ఫాంట్రీ లో ఒక సాధారణ సిపాయిగా పనిచేసిన మంగళ్ పాండే 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటాని నాంది పలికాడు.

1827, జూలై 19న ఉత్తరప్రదేశ్ లోని బలియా జిల్లా నాగ్వ గ్రామంలో జన్మించి, 34 వ బ్రిటిష్ బెటాలియన్ లో పనిచేసిన అతిచిన్న వయస్సు గల బ్రాహ్మణ యువకుడు మంగళ్ పాండే, తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దూషణకు దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు.

అలా 1857, మార్చి 29న కలకత్తాలో బ్రిటీష్ సార్జెంట్ పై మంగళ్ పాండే దాడిచేయడంతో సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికింది.

భారతీయుల్లో బానిసత్వ భావాన్ని పారద్రోలుతూ.. స్వాతంత్ర్య కాంక్షని ఉవ్వెత్తున రగిలించిన తొలి ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు. అప్పటి వరకు బ్రిటీష్ పాలకుల అజమాయిషీని భరిస్తూ, సామాజిక వివక్ష, లెక్కలేనన్ని అవమానాలు, అంగీకరించలేని స్థాయిలో అసమానతలను సైతం పంటి బిగువన భరిస్తూ వచ్చిన భారతీయ సిపాయిలు.. చివరికి తమ మనోభావాలను దెబ్బతీసేందుకు బ్రిటీషర్లు ప్రయత్నించడంతో తిరగబడ్డారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాట గతి రీతినే సమూలంగా మార్చేసింది. బ్రిటిష్ పాలకుల పక్షపాతం సిపాయిల్లో తిరుగుబాటు జ్వాల రగిలించింది. 1856లో లార్డ్ కానింగ్ ప్రవేశపెట్టిన జనరల్ బ్రిటీష్ ఎన్‌లిస్ట్‌మెంట్ యాక్ట్ ప్రకారం సిపాయిలు బ్రిటీష్ పాలనలోని ఏ దేశంలోనైనా విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో కొంతమంది హిందువులు ఈ యాక్ట్‌పై నిరసన తెలిపారు. అలాగే 1856లోనే రాయల్ కంపెనీ ఎన్‌ఫీల్డ్ తుపాకుల్ని సైన్యంలోకి ప్రవేశ పెట్టింది. వీటిల్లో వినియోగించే తూటాలను సిపాయిలు నోటితో కొరికి అమర్చాల్సి ఉండేది. కానీ.. ఈ కొరకాల్సిన భాగంలో ఆవు, పంది కొవ్వుని పూశారనే వదంతి అంతటా వ్యాపించింది. దీంతో ఆవును పవిత్రంగా భావించే హిందువులతో పాటు.. పందిని అపవిత్రంగా భావించే ముస్లింలు ఈ తుపాకుల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫిబ్రవరి 26, 1857న ప్రయోగాత్మకంగా తుపాకుల్ని పరీక్షించాలని బ్రిటీషర్లు ఆదేశించగా.. బారక్‌పూర్‌లోని 19వ దళం సిపాయిలు వ్యతిరేకించారు. దీంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

సిపాయిల తిరుగుబాటు

అనంతరం 1857, మార్చి 29న అదే బారక్‌పూర్‌లోని 34వ పటాలానికి చెందిన మంగళ పాండే తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దీంతో అతనిపై దూషణకి దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అనంతరం 19, 34 పటాలాలను రద్దు చేశారు. అయితే.. ఈ తిరుగుబాటు దావానంలా దేశం మొత్తం వ్యాపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో సిపాయిలు ఆ తూటాలను వినియోగించేందుకు నిరాకరించారు. దీంతో వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి.. పదేళ్లు జైలు శిక్ష విధించారు. పాండే తిరుగుబాటు స్ఫూర్తితో.. ఢిల్లీ చేరిన సిపాయిలు భక్తఖాన్ ఆధ్వర్యంలో ఎర్రకోటలో ప్రవేశించి.. బహదూర్ షాని భారతదేశ చక్రవర్తిగా ప్రకటించి ఉద్యమానికి నాయకత్వం వహించమని కోరారు. కాన్పూర్‌లోనూ నానా సాహెబ్ నాయకత్వంలో తిరుగుబాటు ప్రారంభమైంది. కానీ.. సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో

ఈ తిరుగుబాటు నీరు గారిపోయింది. బహదూర్ షాని బ్రిటీషర్లు అదుపులోకి తీసుకుని రంగూన్ జైలుకి తరలించడంతో ఉద్యమం గతి తప్పింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయాడు. బ్రిటీషర్లు అప్పట్లో పైచేయి సాధించినా.. ఈ సిపాయిల తిరుగుబాటు మాత్రం స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసిన తొలి పోరాటంగా భారతీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

ఆధునిక భారతదేశంలో పాండేను హీరోగా విస్తృతంగా పరిగణిస్తారు. ఆయనను గౌరవించటానికి 1984 సంవత్సరంలో భారత ప్రభుత్వం తపాలా బిళ్ళను జారీ చేసింది.

హిందీ చిత్రం 'మంగల్ పాండే: ది రైజింగ్' మరియు 2005 లో 'ది రోటీ తిరుగుబాటు' అనే రంగస్థల నాటకంతో సహా అనేక సినిమాలు మరియు రంగస్థల నాటకాలు అతని జీవితంపై ఆధారపడి ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

మానసిక ఆరోగ్య ప్రదాత

సంగీతమే !

(29 మార్చి "ప్రపంచ పియానో దినం" సందర్భంగా)

అన్ని సంగీత వాయిద్యాల్లో రారాజుగా పియానోకు పేరుంది. గ్రెగోరియన్ క్యాలండర్‌లో 88వ రోజు, అనగా మార్చి 29న (పియానో వాయిద్యానికి 88 కీస్ ఉన్న కారణంగా) "ప్రపంచ పియానో దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అన్ని వయస్సుల పినానో ప్రేమికులు, పియానో అభిమానుల ముందు పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రోజున పియానో వాయించడం ఒక ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 2015లో నిల్స్ ఫ్రామ్ చొరవతో ప్రపంచ పియానో దినం పాటించడం ప్రారంభమైంది.

పియానో ప్రయోజనాలు:

1700 ఏడాదిలో బార్టొలోమియో క్రిస్టొఫొరీ కనుగొన్న పియానో కాలక్రమం తన ఆకారాన్ని మార్చుకుంటూ నేడు ఈ రూపంలోకి వచ్చింది. ఆనందం, వినోదం పంచడానికి పియానో వాయిద్యం వినియోగపడుతున్నది. పియానో వాయించడం లేదా పియానో వినడం వలన జ్ఞాపక శక్తి పెరగడం, చేతులు-నేత్రాల మధ్య సమన్వయం మెరుగుపడడం, మానసిక ఆందోళన లేదా ఉద్రేకం తగ్గడం జరుగుతుంది.

ప్రపంచ పియానో దినం రోజున ప్రముఖ పియానో వాయిద్యకారులు ఉచితంగా పియానో వాయిస్తూ సంగీతాభిమానులకు వీనుల విందు చేస్తారు. పియానో వాయిద్యానికి తోడుగా సంపోజర్స్, పెర్ఫామర్స్, పియానో ప్రేమికులు, ట్యూనర్స్, బిల్డర్స్ సమన్వయంతో సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ప్రపంచ పియానో దినం రోజున పియానో నేర్చుకోవడం మొదలు పెట్టడం, పియానో టీచర్స్‌ను సన్మానించడం లేదా కృతజ్ఞతలు చెప్పడం, బహిరంగ ప్రదేశాల్లో వాయించడం, పియానో సంగీత ప్రదర్శనలకు హాజరుకావడం, ఆన్‌లైన్‌లో పియానో సంగీతాన్ని ఆస్వాదించడం లాంటివి చేయవచ్చు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

భవిష్యత్ అంతా భారతీయులదే..

• ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి28(నినాదం న్యూస్): భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్‌వన్ అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని.. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని.. ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు. బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడా.. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరా. ఇప్పుడు అదే మైక్రో సాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారు' అని తెలిపారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందన్నారు. మనమంతా కృషిచేస్తే త్వరలోనే ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని వెల్లడించారు. భారత్‌కు ఉన్న వరం జనాభా అని.. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయన్నారు. భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్యే లేదన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని చెప్పారు. అమెరికాలో ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలా మంది పోగవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కోరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్	కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ	పంపిన డిమాండ్ నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం	వాస్తవముగా స్వాధీనత తేది
1	బివిఎస్ రామచంద్రరావు, బలిజి గౌరీ మౌనిక & గుంట చిరంజీవి/NHL00270000953/ విశాఖపట్నం	ఆంధ్రప్రదేశ్, పిన్: 531114, విశాఖపట్నం, పి.ఓ. రోలుగుంట, నర్సీపట్నం, రోలుగుంట మండలం, గుండుబాబు గ్రామం, ఎస్.నెం. 165-2-బి, పట్టా నెం. 1404.	10-07-2023 & Rs.13,87,756/-	27-03-2025

తేది: 29-మార్చి-2025, ప్రదేశము: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

• అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ

నర్సిపట్నం, మార్చి28(నినాదం న్యూస్): ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు.

ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

అమరావతి, మార్చి28(నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

అమరావతి, మార్చి28(నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ చైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

వల్లభనేని వంశీకి భారీషాక్

అమరావతి, మార్చి28(నినాదం న్యూస్): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో..

భారం మోపొద్దు

• సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

తాడేపల్లిగూడెం, మార్చి28(నినాదం న్యూస్): ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దని, పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు లో భాగంగా తాడేపల్లిగూడెం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మీ థియేటర్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలమీద భారాలు మోపాడాన్ని ఆయన ఖండించారు. గత ప్రభుత్వం హయాంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్ భారాలు మోపుతున్నారని, స్మార్ట్ మీటర్లు సరవేగంగా బిగిస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ట్రూఆఫ్ చార్జీలు, సర్ధుబాటు- చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగు బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.ట్రూఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై 8114 కోట్ల రూపాయలు భారాలు వేయడం వల్ల గృహ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యుత్ చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్ల ను బిగిస్తున్నారని ఆయన అన్నారు. ఎపిఇపిడిసిఎల్ పరిది విజయనగరం జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఐదు జిల్లాల్లో వాణిజ్య సముదాయాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొదట అమర్చిన తరువాత ఇళ్ళకు అమర్చాలని ప్రభుత్వ ఆలోచన అని, దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు టిడిపి, జనసేన, బిజెపి విద్యుత్ చార్జీల పై చేసిన విమర్శలు అధికారం చేపట్టాక మరిచి పోయిందని ఆయన అన్నారు.టిడిపి కూటమి ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పోలవరాన్ని 72శాతం

పూర్తిచేసిన బాబు

• మిగతా 28శాతం పూర్తి చేయలేకపోయిన జగన్
• మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, మార్చి28 (నినాదం న్యూస్): 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం చంద్రబాబు పూర్తి చేశారని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్లపాటు ఏలిన జగన్ మిగా 28శాతం పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేశారని మండిపడ్డారు. శుక్రవారం మంత్రి పాలకొల్లులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాడు మధుకాన్ కాంట్రాక్టర్ను రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసం చేస్తే.. 2019 నందు రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా జగన్ రెండో విధ్వంసం చేశారని మంత్రి చెప్పారు. జగన్ పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి, రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్టు- ఉందని మంత్రి చెప్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం ఇలా అన్ని ప్రాజెక్టులకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందని అంటే ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటు-ందో తెలియని వ్యక్తి పోలవరం గురించి మాట్లాడడమా అని ఎద్దేవా చేశారు. పోలవరం నాకు అర్థం కాలేదు, అందుచేత ఎవరికీ అర్థం కాదు పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేము అన్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రికి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా ..అని ప్రశ్నించారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబర్, 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి సిఎం జగన్ అసెంబ్లీలో మాట్లాడాడని చెప్పారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15 మరియు 45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అన్నారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 అడుగుల వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. 9 నెలలు కూటమిపాలన లో పోలవరం కు రూ. 5052 కోట్లు- అడ్వాన్స్ గా చంద్రబాబు సాధించారు అన్నారు. 829 కోట్లు- నిర్వాసితులు ఖాతాలో చంద్రబాబు జమ చేశారు అన్నారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎగువ కాపర్ డ్యాం బలోపేతానికి బట్రస్ డ్యాం పనులు జరుగుతున్నాయి అన్నారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు అని మంత్రి నిమ్మల హెచ్చరించారు. ఏ ప్రాజెక్టుకు డయాఫ్రమ్ వాల్ ఉంటుందో తెలియని వ్యక్తి కూడా పోలవరం గురించి మాట్లాడటమా? పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్న మాజీ మంత్రికి ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అన్నారు. 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే.. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థం తగ్గించి ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్. 9 నెలల కూటమి పాలనలో పోలవరానికి చంద్రబాబు రూ.5,052 కోట్లు- అడ్వాన్స్‌గా సాధించారు. రూ.829 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. రూ.990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతానికి బట్రస్ డ్యామ్ పనులు జరుగుతున్నాయి. జగన్ ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని నిమ్మల మండిపడ్డారు.

ఏసీబీకి చిక్కిన రిజిస్ట్రార్

కాకినాడ, మార్చి28(నినాదం న్యూస్): ఎసిబిఇ మరో భారీ అవినీతి చేప చిక్కింది. లక్ష రూపాయల లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిలు ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గ్యాస్ ఏజెన్సీ బదలాయింపు కోసం వెళితే లంచడం అడగడంతో అతను ఎసిబిని ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వలపన్ని అవనీతి చేపలను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. వీరిద్దరిని వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బెట్టింగ్ భూతానికి యువకుడు బలి

కడప, మార్చి28(నినాదం న్యూస్): ఆన్లైన్ బెట్టింగ్ భూతానికి మరో యువకుడు బలై పోయాడు. బెట్టింగ్ యాప్స్‌లో భారీగా డబ్బులు పెట్టి, మోసపోయిన ఏపీకి చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏపీలోని కడప జిల్లాకు చెందిన ప్రేమ్ సాయి అనే యువకుడు తొందరగా డబ్బులు సంపాదించాలి అనే అత్యాశతో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టేవాడు. మొదట్లో తక్కువ డబ్బులు పెట్టినపుడు డబ్బులు వస్తున్నాయని ఆశపడి తర్వాత ఎక్కువ డబ్బులు పెట్టడం మొదలు పెట్టాడు. అవి లాస్ అవడంతో ఎలాగైనా ఆ మొత్తం డబ్బులు తిరిగి రాబట్టుకోవాలని అందినచోట అప్పులు చేసి మరీ దాదాపు రూ.8 లక్షల వరకు యాప్స్‌లో పెట్టాడు. చివరకు అవి కూడా కోల్పోవడంతో.. అప్పులు ఇచ్చిన వారికి ఎలా చెల్లించాలో తెలియక.. ఇంట్లో వారికి మొహం చూపించలేక చివరికి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. బెట్టింగ్ యాప్స్ లను నమ్మకూడదని ప్రభుత్వాలు, పోలీసులు, అధికారులు ఎంతగా ప్రచారం చేసినా.. అవి ఏ మాత్రం ప్రయోజనం ఉండటం లేదని తెలుస్తోంది.

ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే..

అకౌంట్‌లో డబ్బులు

• రబీ కొనుగోళ్లపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

విజయనగరం, మార్చి28(నినాదం న్యూస్): రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బులు అకౌంట్‌లో వేయడం జరుగుతుందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి RSKలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఈ క్రమంలో రూ.8,138 కోట్ల నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇక వచ్చే నెల(ఏప్రిల్) నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

ఈ నెలఖారు వరకే గడువు..

ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడానికి దీపం-2 పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో తొలి ఉచిత సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు (మార్చి 31, 2025) వరకే గడువు ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దీపం-2 పథకం ద్వారా 98 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్‌ను పొందారని ఆయన వివరించారు. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేయబడతాయి. నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ అందించబడుతుంది. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ అవుతుంది. ఈ పథకానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, సమాచారం లోపం ఉంటే టోల్ ఫ్రీ నంబర్

ప్రైవేటు గోడౌన్‌ల వద్ద AI కెమెరాలు

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత మరియు నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్ వద్ద ఏఐ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గోడౌన్‌లో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు.

తృణ ధాన్యాల వినియోగంపై అవగాహన

విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా హాస్టల్‌లకు రూ.లక్షా 14 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తృణ ధాన్యాల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో చౌక ధరల దుకాణాల నుంచి రాగి, కొర్రలు, సజ్జలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. దీనిపై విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు.అదేవిధంగా తృణ ధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

కిమ్స్ ఎదుట అంజలి బంధువుల

సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి

ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ఖమ్మం, మార్చి28(వినాదం న్యూస్):సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యో గులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మం దిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానంకార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్‌గా పని చేస్తున్న రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్. రాధ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్ప క్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. డిఆర్వో పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్‌ను కలిసిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం, మార్చి 28(నినాదం న్యూస్): పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌ను శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ గురించి చర్చించారు. ఖమ్మం ఎంపీ వివరించిన తీరును బట్టి రైల్వే బోర్డు చైర్మన్‌గ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించిన అంశాలను కచ్చితంగా పరిశీలనలో ఉంచుకుంటామని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

గోర్ బోలిని అధికార భాషగా గుర్తించాలి

నూతనకల్ మార్చి 28,నినాదం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాం గం 8 షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడం పై శుక్రవారం తుంగతుర్తి యువజన నాయకుడు మూడ్ మోహన్ నాయక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల మంది బంజారా భాషను మాట్లాడుతారని, దీన్ని అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని జూపల్లి కృష్ణారావు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ఆమోదిం చారన్నారు. ప్రజా ప్రభుత్వానికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

నూతనకల్ మార్చి 28 నినాదం న్యూస్: వ్యవసాయ యంత్రీకరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం) కింద రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు యంత్రాలు అందించేందుకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి మురళి బాబు తెలిపారు. మండలానికి విత్తనము విత్తు పరికరం ట్రాక్టర్ డ్రాన్ 01,రోటావేటర్స్ 03, పవర్ స్ప్రేయర్స్ 05, బ్యాటరీ స్ప్రేయర్స్ 05, తదితర పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆసక్తి అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు తో పాటు ఫోటో ,పట్టా దారు పాస్ పుస్తకం ,ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆసక్తి గల మహిళ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

చౌటుప్పల్,మార్చి28 (నినాదం న్యూస్): చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతి చెందినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పురంకు చెందిన గుండ్ల యాదయ్య (70) రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని లోయపల్లి గ్రామంలోని తన పెద్ద కుమార్తె ఇంటికి గురువారం వెళ్లాడు. తిరిగి జలాల్‌పురంకు శుక్రవారం ఉదయం టివిఎస్ ఎక్సల్ వాహనంపై బయలు దేరాడు. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్ గేట్ ద్వారా వెలు తుండగా జాతీయ రహదారిపై విజయవాడ నుండి హైదరా బాద్ వైపు అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈసంఘటనలో యాదయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యాదయ్య అల్లుడు మోర సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వక్ఫ్ అమెన్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన

కోదాడ,మార్చి 28(నినాదం న్యూస్): కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది, ముఫ్తీ అతార్ మౌలానా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అన్ని మసీదుల్లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు చేతులకు నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారి పై వందలాది మంది ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకిక వాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లు ను ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులంతా ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నయీమ్ భాయ్, మహిమూద్, మజాహార్, మహమ్మద్ సాబ్, మునీర్, అలీ బాయ్, అబ్బు, ఆసిఫ్, అల్తాఫ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు...

ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు

- ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్‌గా ఉండేలా చర్యలు.
- జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్

ఖమ్మం, మార్చి 28(నినాదం న్యూస్): ప్రణాళి కాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్‌లో ఉన్న సభ్యులు యాక్టివ్‌గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్గించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం

- వర్షపు నీరును నిలువ చేసేందుకు రైతులు కృషి చేయాలి
- ప్రాజెక్టు అధికారి వీరన్న, ఎంపీడీవో శ్రీనివాస్

ఆళ్లపల్లి మార్చి 28 నినాదం న్యూస్ : మండల పరిధిలోని నడిమిగూడెం,బోడాయికుంట గ్రామపంచాయతీలలో శుక్రవారం వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ధీరావత్ శ్రీను తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఏపీఎం రామ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా తొలుత ఇంకుడు గుంటలకు భూమి పూజ చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. వాటర్ షెడ్ ప్రాజెక్టు అధికారి వీరన్న, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభించడం గర్వకారణం అని మండల అధికారులు అన్నారు. ప్రతి వర్షపు నీటి బొట్టును పల్లపు సారవంతమైన ప్రాంతాల్లో నీటిని నిలువ ఉంచుకోవాలని, వర్షపు నీరును నిలువ చేసేందుకు రైతులు కృషి చేయాలని సహజ వనరులైన భూమి, నీరు, పచ్చదనం వంటి వాటిని సంరక్షించి వాటి సామర్థ్యాన్ని పెంచుట కొరకు భూసార, నీటి సంరక్షణ పనులు వాటర్ షెడ్ పథకం ద్వారా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని ప్రాజెక్టులలో చేపట్టడం జరుగుతుందని వర్షపు నీటిని నిలువ ఉంచుట కొరకు ఇంకుడు గుంటలు, భూగర్భ జల మట్టాన్ని పెంచడం ద్వారా సాగు విస్తీర్ణం సిస్త్రీకరణ చేయుట కొరకు చెక్ డ్యాములు నిర్మించుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నాగజ్యోతి, డిపిఎం రమాకాంత, ఎంపీఓ సీతారామరాజు, వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్, పశు సంర్ధక శాఖ ఏఈ వివేకు ,విద్యాశాఖ అధికారి ఎంఈఓ కొమరం శాంతారావు, ఏపిఎం రాము కుమార్, ఏపీవో రఘునాథ్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, హెల్త్ఎడ్యుకేటర్‌రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు జబ్బర్, పుష్పరాజు, అన్వేష్, అనురాధ, త్రివేణి, ఉపాధి హామీ టిఏలు శంకర్, భద్రం, శోభన్, సిసి పెద్దులయ్య, వివోలు దొడ్డి రాము, తదితరులు పాల్గొన్నారు.

రికార్డు సృష్టించిన మణుగూరు సింగరేణి కాలరీస్

ఓబీలో రికార్డు తిరగరాసిన పీకే ఓసి2

మణుగూరు మార్చి 28(నినాదం న్యూస్) : మణు గూరు సింగరేణి కాలనీలో ఎన్నడూ లేడు విధంగా గురువారం రోజు ఉత్పత్తి రికార్డు సృష్టించి నట్లు సిం గరేణి సంస్థ ఎండి బలరాం నాయక్ స్వయంగా అభి నందించినట్లు. మణుగూరు సింగరేణి కాలనీ సంస్థ జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ శుక్రవారం పత్రి కలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఒక్క రోజులో డిపార్ట్మెంటల్ ద్వారా104, 000 క్యూబిక్ మీటర్ల ఓబీ నుంచి వెలు కలికి తీయడం జరిగిం దని ఆయన పేర్కొన్నారు. 2021 సంవత్సరంలో తమ పేరు మీద ఉన్న1, 01,000 క్యూబిక్ మీ టర్లు రికార్డును తానే బ్రేక్ చేసినట్లు పీకే ఓసి టు వరుసగా గత నాలు గేళ్ల నుండి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకుంటుందని సింగరేణి సంస్థ వెల్ల డించింది. అలాగా ఐదో ఏడాది కూడా అవార్డు అందుకొని ఉన్న మైన్ పై పని చేస్తున్న కార్మికులు అధికారులు సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైనట్లు జియం రామ్ చందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం తరఫున కార్మికులు యూని యన్ నాయకులకు అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన సి అండ్ ఎండి బలరాం వెల్లడించారు. అలాగే ప్రకాశవనం ఓసి టు గని ఓబిలో రికార్డు సృష్టిం చిందని, ఒక్కరోజులోనే 1,4000 క్యూబిక్ మీటర్లు ఓవర్ బర్డెన్ తీసి పీకే ఓసి టు గని మరోసారి రికార్డు సృష్టించినట్లు ఆయన పేర్కొన్నారు. సాధా రణంగా మూడు షిఫ్టులలో కలిపి రోజు వారి టార్గెట్ 62000 క్యూబిక్ మీటర్లు ఉండగా గురువారం ఒక్కరోజే 22.5 గంటల్లో(1, 04,00%%) క్యూబిక్ మీటర్లు ఓబి తీసి రికార్డు సృష్టించినట్లు ఆయన పేర్కొ న్నారు. వరుసగా 2021 22 23 24 ఆర్థిక సంవత్సరాలలో ప్రతి సింగరేణి డే డిసెంబర్ 23న యాంత్రిక సామర్థ్య విని యోగం బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును పీకే ఓసి టు అం దుకుంది అని పేర్కొన్నారు. ఇంతటి రికార్డును సృష్టిం చిన సింగరేణి సంస్థ సీఎండీ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎండి సత్యనారాయణ రావు డైరెక్టు ఆపరేషన్ ఎల్విసూర్య నారాయణ డైరెక్టర్ పిపి కే వెంకటేశ్వర్లు మరియు మణుగూరు ఏరియా దుర్గం రామచందర్ అధికారు లను కార్మికులను యూనియన్ ప్రతినిధులను ఎండి ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం, మార్చి28(నినాదం న్యూస్): పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవిం చాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తా మని అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖర్జూర పండును స్వయంగా తినిపిం చారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలి పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు రంజాన్ తోఫా

- షేక్ షాకీర్ కుమారుల ఔదార్యం

సత్తుపల్లి, మార్చి 28 (నినాదం న్యూస్): సత్తుపల్లి పట్టణం విద్యానగర్ రోడ్ లో కమల్ మిత్ర ఆటో కన్సల్టెన్సీ %డ% కమల్ మిత్ర బజాజ్ షో రూమ్ వారి ఆధ్వర్యంలో షేక్ షాకీర్ కుమారులు కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రెహ్మద్ పాషా వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని సుమారు 400 మంది ముస్లిం కుటుంబాల మహిళలకు, పేద హిందూ కుటుంబ మహిళలకు రంజాన్ " తోఫా " ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలకు సహాయం అందిస్తున్న షాకీర్ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియజేసారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు కు ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

ఓ.. మహిళా నీ హక్కులు తెలుసుకో ..

అంగన్వాడీ సెక్టార్ మీటింగ్‌లో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు

వైరా మార్చి 28 (నినాదం న్యూస్): వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు మానవ హక్కులు- మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయించి, ఆశా కార్యకర్తలకు డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు, అంగన్వాడీ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కులను దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మరికొంత మందికి తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా మహిళా హక్కులు, వినియోగదారుల హక్కు చట్టం,పోక్సో చట్టం, పోలీస్ చట్టం,బాల్య వివాహాలు మొదలగు చట్టాలపై అవగాహన కల్పించి, నూతన చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. అంగన్వాడి సూపర్వైజర్ శ్రీ లక్ష్మి వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

గిరిజన యువతికి న్యాయం చేయాలి

ఖమ్మం మార్చి 28 (వినాదం న్యూస్): ప్రేమ , పెళ్లి , పేరుతో మాయమాటలు చెబుతూ శారీరికంగా వాడుకొని , వివాహానికి తిరస్కరించి , మోసానికి పాల్పడిన నిఖిల్ తో పాటు అతని తల్లిదండ్రులు , సోదరీ ఆమె భర్తను వెంటనే అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించాలని .జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వీరమాత సావిత్రిబాయి పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రకటించారు. అనంతరం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) కు బాధితురాలి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ ,కార్యదర్శి స్పందన మాట్లాడుతూ సత్తుపల్లి లో మైనా గిరిజన బాలికను నిఖిల్ అనే యువకుడు ప్రలోభాపర్చి , శారీరికంగా లొంగ తీసుకున్న విషయంను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అతని తండ్రి భూక్య శంకర్ లాల్ భార్య సుజాతల దృష్టికి తీసుకెళ్లగా వారు ఎంగేజ్మెంట్ చేశారని , ఆ తర్వాత రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేసి , చివరికి వివాహానికి నిరాకరించారని తెలిపారు. నిందితులు , పోలీసులు కుమ్మక్కై, కేసు తీవ్రతను తగ్గించే విధంగా ఎఫ్.ఐ.ర్ ను రూపొందించారని ఆరోపించారు. దీని వెనుక సత్తుపల్లి ఎమ్మెల్యే భర్త హస్తముందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. అనేక కేసులు రాజకీయ నాయకుల జోక్యం ,పోలీసుల కుమ్మక్కు కారణంగా నీరు కార్ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక ఎస్సీ ఎస్టీ కేసులలో న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, బాధితులకు న్యాయం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల పువ్వాడ ఉదయ నగర్ లో సంగ పంగా అలియాస్ పందుల లక్ష్మి ను అక్కడ మాజీ సర్పంచ్ సోదరుడు నరసింహారావు చేసిన మోసంపై కూడా ఫిర్యాదు చేశామని , ఆ కేసులో కూడా ఇప్పటివరకు బాధితురాలు లక్ష్మికి న్యాయం జరగలేదని విమర్శించారు. ఖమ్మంలోని మహిళా కళాశాల లో ఒక ఉద్యోగిని పట్ల అక్కడ ఉద్యోగి చేసిన దారుణంపై సైతం ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. వీటన్నిటిపై తమ సంఘం ఆధ్వర్యంలో దశాల వారి ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అధికార ప్రతినిధి త్రివేణి , జిల్లా గౌరవ సలహాదారులు లక్ష్మి , ప్రమీల, ఝాన్సీ, లలిత ,శ్రీదేవి, సంధ్య, సుభద్ర, లక్ష్మీబాయి, నాగేంద్ర ,విజయలక్ష్మి, రమణి, జ్యోతి, సుజాత, శ్వేత, సృజన, కవిత పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులతో స్నేహ సంబంధాలు మెరుగు

కోదాడ మాజీ సర్పంచ్ వీరనేని వెంకటరత్నం బాబు

కోదాడ,మార్చి 28 (నినాదం న్యూస్): ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు .కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కాలేజీ ఎదురుగా 26 వార్డు మైనార్టీ నాయకులు షేక్ ఖాజా మొయినుద్దీన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐక్యతకు సోదర భావానికి

మత్తు పానీయాల నివారణపై కళాజాత

మహాముత్తారం, మార్చి 28 (నినాదం న్యూస్): మత్తు పానీయాల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో కళాజాత నిర్వహించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు నిమ్మగూడెం గ్రామంలో కళాకారులు వివిధ అంశాలపై కళా ప్రదర్శన చేపట్టారు. గ్రామాల్లో మత్తు పానీయాలను సేవించరాదని, మత్తు పదార్థాలతో భవిష్యత్ అంధకారం అవుతుందని వివరించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రత అవసరమని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో కళాకారులు సెగ్గం శిరీష, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, ఒనపాకాల కుమార్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, సోదారి సురేందర్, చిలుముల మధుబాబు, చీకట్ల శంకర్, గడ్డం నాగమణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నూతనకల్ మార్చి 28(నినాదం న్యూస్): రాష్ట్రంలో 32 లక్షల లంబాడి జనాభా ఉన్నటువంటి మేము డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని సూర్యాపేట జిల్లా గిరిజన నాయకుడు భూక్య మహేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిక్యతండాలో మాట్లాడుతూ.. త్వరలో విస్తరించనున్న కేబినెట్లో కాంగ్రెస్ కు అండగా నిలిచిన మా లంబాడీలు రామచంద్రనాయక్ కు మంత్రివర్గంలో అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ వృత్తిలో ఉండి ప్రజలకు సేవ చేసి ప్రజా జీవితంలోకి వచ్చి సేవ చేస్తున్నాడని తెలిపారు.

చేనేత సంఘ భవనానికి ప్రభుత్వం సహాయం అందించాలి : కడారి బిక్షం

సూర్యాపేట ప్రతినిధి మార్చి 28 (నినాదం న్యూస్): జిల్లా చేనేత సహకార సంఘం భవనం శిథిలావస్థకు చేరుకుందని ప్రభుత్వం భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కడారి బిక్షం కోరారు. జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనం నందు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ చేనేత అభివృద్ధి కొరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయహస్తం, పొదుపు నిది, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు . అనంతరం మాజీ మంత్రి సూర్యాపేట ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ముశం వెంకటరమణ, సత్యవతి, మల్లయ్య, నరసింహారావు, అప్పం శ్రీనివాస్ ,గిరీష్ కుమార్ ,రమేష్, శ్రీనివాస్, ముషం హరి,సాయి నేత ,మధు, లక్ష్మయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచండి

- సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి

కోదాడ/అనంతగిరి, మార్చి 28(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత ఉపాధి, కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస పథకం గడువు పెంచి రాష్ట్రంలో ఎక్కువమంది యువకులకు లబ్ది చేకూరేలా చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఆయన నినాదంతో మాట్లాడుతూ....నిరుద్యోగ యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం. మార్చి 17వ తారీఖున ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఏప్రిల్ 5వ తారీఖు మాత్రమే గడువు ఇచ్చిందని, ఈ గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. కానీ చాలామంది కుల దృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, సర్వర్ మొరాయిస్తున్న నేపథ్యంలో చాలామందికి సంబంధిత పత్రాలు అందలేదన్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా కూడా చాలామంది నిరుద్యోగులు ఇంకా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోలేదు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువకులను పట్టించుకోలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో లబ్ధిదారులకు కులము ఆదాయం సర్టిఫికెట్ రావడానికి కొంత ఇబ్బంది జరుగుతున్న పరిస్థితులలో ఈ పథకానికి కొంత గడువు పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు

కోదాడ,మార్చి 28(నినాదం న్యూస్): పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు తప్పవని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం గతంలో పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కిన నేరస్తులను బైండ్ ఓవర్ చేసి మాట్లాడారు. మరోమారు పేకాట ఆడుతూ చికితే కఠినమైన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ ఎస్ఐ ఎస్కే సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ పై చట్టం చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

నర్సంపేట, మార్చి 28(నినాదం న్యూస్): బీసీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ గారి ఆదేశాలమేరకు నర్సంపేటలో నర్సంపేట నియోజక వర్గం ఇంచార్జ్ వంగ రవి యాదవ్ అధ్యక్షతన కన్వీనర్ కొండ శ్రీశైలం సహకారం తో శుక్రవారం రోజు బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల చర్చ వేదిక జరిగింది.ముఖ్య అతిథులుగా బీసీ రాజ్యాది,కార సమితి రాష్ట్ర కార్య దర్శి ముంజాల రాజేందర్ పాల్గొని ప్రశాంగించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.... విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల రాజకీయాల్లో 42 శాతం బీసీ రేజర్వేషన్ల పెంపు బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది. అదేవిధం గా బిల్లు పెట్టడం ఎంత ముఖ్యమో అది చట్టంగా మారేవరకు కూడా అందరూ ఏకతాటి పైకి వచ్చి జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి , మరియు వివిధ పార్టీల సహకారంతో అది బిల్లుగా పాస్ అయ్యేవ రకు బీసీ రాజ్యాధికార సమితి నిరంతరం పోరాడు తుందని తెలిపారు...కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్రంలో కులగనన చేయడం జరిగింది, ఆ ప్రకారమే తెలం గాణ శాసనసభ లో విద్యా, ఉద్యోగ ., స్థానిక సంస్థ లలో రాజకీయ రిజర్వేషన్స్ 42% శాసనసభలో అన్ని పార్టీలు ఏకమై ఈ బిల్లు కు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బీసీ బిల్లు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నాము, అదే విధంగా కేంద్ర ప్రభుత్వానికి అమలు చేయాలని, ఈ బిల్లు తొమ్మి దవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాము, 42% ప్రకారం చట్టసభలలో కూడా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, కేం ద్రం ప్రవేశపెట్టిన మహిళ కోట 33% బిల్లులో కూ డా బీసీ మహిళా వాటా ఎంతో తేల్చాలని కోరారు. ఎది ఏమైనా మా అంతిమ లక్ష్యం బీసీ రాజ్యాధికా రమే మేనని రాజేందర్ గౌడ్ అన్నారు.వంగ రవి యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలనీ, డిమాండ్ చేశారు.కొండ శ్రీశైలం మాట్లాడుతూ కేంద్రప్రభు త్వం బీసీ మంత్రత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు

- రోడ్డు ప్రమాదాల నివారణకోసమే జరిమానా
- రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలి
- సూర్యాపేట ఎస్పి కె నరసింహ

సూర్యాపేట ప్రతినిధి మార్చి 28 (నినాదం న్యూస్): పోలీసు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు సమయంలో పోలీసు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రతా సామాగ్రి ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠీ (బ్యాటెన్), రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం మొదలగు సామాగ్రిని శుక్రవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నరసింహ సిబ్బందికి అందించారు. వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీసు సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

రోడ్డు భద్రత నియమ నిభందనలు ఉల్లంఘించే వానదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవు అని హెచ్చరించారు. పోలీసు జరిమానాలు విధించేది ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని కేవలం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమే అన్నారు.ట్రాఫిక్ సేఫ్టీ సామాగ్రి అందించిన కార్యక్రమంలో ఏఆర్ డియస్పి నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,ఆర్ ఐ నారాయణ రాజు, నరసింహ,ఎస్ ఐ లు ట్రాఫిక్ సాయి రామ్, బాలునాయక్, మహేశ్వర్,ఐటి కోర్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, చివ్వెంల, సూర్యాపేట టౌన్ సిబ్బంది ఉన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

సూర్యాపేట ప్రతినిధి మార్చి 28 (నినాదం న్యూస్) : విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు అన్నారు. శుక్రవారం కళాశాలలో 2022-25 ఎన్ సి సి ఫేర్వెల్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు దేశ సేవలో సైతం పాలు పంచుకోవాలని సూచిం చారు. చదువుకున్న కళాశాలకు, ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్, ఎన్ సి సి కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, అధ్యాపకులు, శాస్త్రి, కవిత ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

లంబాడలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలే

- ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): తెలంగాణా రాష్ట్రంలో 35 లక్షల జనాబా కలిగిన లంబాడి సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో చోటు కల్పిస్తూ మంత్రి పదవి ఇచ్చి లంబాడీల ఆత్మగౌరవన్ని కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లంబాడి త%శీ%డాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు లంబాడీలకు మొదటి విడతలోనే మంత్రి పదవులు ఇచ్చి గౌరవించాయని, కానీ ఈ ప్రభుత్వం లంబాడి ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. వచ్చే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రంలో కులాల వారీగా ఎన్ని మంత్రి పదవులు కేటాయించారో పరిశీలించాలని, అగ్రవర్ణ కులాలకు మంత్రి పదవుల వరద కురిపించారని, సామాజికంగా చైతన్యం లేని కులాల వారికి ఎన్ని పదవులు ఇస్తారో పరిశీలించాలని తెలిపారు. సమస్యలను, ప్రాంతాలను, అభివృద్ధి పరచాలని ఉద్యమించే ఉద్యమ నాయకులు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయించాలని, ఉద్యమాలు చేసే దుస్థితి విడ్డూరంగా ఉందని ఈ విధంగా రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని పూల్ సింగ్ నాయక్ దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దనే అన్ని మంత్రి పదవులు పెట్టుకుంటే సమాజానికి ఏమి లాభామో ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణలో పూర్తి మద్దతు పలికి ఎమ్మెల్యేలను గెలిపిస్తే మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానాలు చేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు .ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజకుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డెంగీ కుమార్ పాల్గొన్నారు.

పేదల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట, మార్చి 28(నినాదం): ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసెవాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట లో ఎం ఎస్ పి, డి బి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిసెవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు చేరుకున్న సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడారు.నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలనిరమేష్ డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరానికి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించగా ఈ దీక్షలలో పేదలు జిల్లా కలెక్టర్ శ్రీమతి శారదా దేవి ఫోటోతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి లత రవి, విమల, విజయ, సమ్మక్క,సరస్వతి, సుధారాణి,స్వరూప,నిర్మల,వనజ, రామకృష్ణ, నాగలక్ష్మి, రాజు,రాజమణి,చక్రపాణి,వేణు, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గోరు బోలి భాషకు అరుదైన గౌరవం

- తెలంగాణ అసెంబ్లీది చరిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య నాయక్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గోరుబోలి బాషకు అరుదైన గౌరవం దక్కింది. అనేక ఏండ్లుగా ఈ బాషకు సరైన గుర్తింపు లేకపోగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లంబాడా బాషకు గుర్తింపు లభించినట్లు అయింది. తెలంగాణ ప్రభుత్వం గోరుబోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్రానికి పంపడం పట్ల కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరుబోలి బాషకు గుర్తింపు కల్పించేలా అసెంబ్లీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు వేసినట్లేనని, ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణమన్నారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమన్నారు. గోరుబోలి బాషకు గౌరవం దక్కించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

నల్లగొండలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నల్లగొండ, (నినాదం న్యూస్): టిడిపి ఆవిర్భవించి నేటికి 42 సంవత్సరాలు పూర్తి చేసుకుని 43వ సంవత్సరములోనికి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నల్లగొండ పట్టణ తెలుగుదేశం పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, వర్గాలకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి పార్టీని స్థాపించిన ఎనిమిది నెలల్లో అఖండ విజయాన్ని సాధించి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించారని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం హ యాంలో అందించడం జరి గిందని అన్నారు ఆయన ప్రారంభించిన సంక్షేమ పథ కాలు నేటికీ నేటి ప్రభుత్వాలు కొనసాగి స్తున్నా యని పేర్కొ న్నారు తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు అందరూ రేపటి ఆవిర్భావ దినోత్సవాన్ని పం డుగ వాతావరణంలో జరుపు కోవాలని పిలుపు నిచ్చారు నల్లగొండ పట్ట ణం లో ఉన్న నాయకులు కార్యకర్తలు అంద రూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వాడగూడెంలో పెసా గ్రామ సభ

-నల్ల పోశమ్మ తల్లి సొసైటీకి ఇసుక రీచ్ నిర్వాహణ అప్పగిస్తూ తీర్మానం

మంగపేట, మార్చి 28 (నినాదం న్యూస్) : మండలంలోని వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఇసుక రీచ్ నిర్వహణ గ్రామంలోని శ్రీ నల్ల పోశమ్మ తల్లి ఇసుక కాంట్రాక్ట్ సొసైటీకి దక్కింది. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పాలాయిగూడెం (ఎస్టీ కాలనీ)లో వాడగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి వనజ ఆధ్వర్యంలో శుక్రవారం పెసా గ్రామ సభ నిర్వహించారు. ఈ పెసా గ్రామ సభకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ ఎం.మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వాడగూడెం గ్రామ ప్రత్యేక అధికారిణి కే.భావన తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పగిడిద్దరాజు సమ్మక్క సారక్క ఇసుక కాంట్రాక్ట్ సొసైటీ, శ్రీ నల్ల పోశమ్మ తల్లి ఇసుక కాంట్రాక్ట్ సొసైటీ అనే రెండు సొసైటీలు ఉన్నాయి. అయితే అందులో పగిడిద్దరాజు సమ్మక్క సారక్క ఇసుక కాంట్రాక్ట్ సొసైటీకి సంబంధించి ఆడిట్ కాకపోవడంతో కేవలం శ్రీ నల్ల పోశమ్మ తల్లి ఇసుక కాంట్రాక్ట్ సొసైటీని మాత్రమే రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీగా గుర్తించి ఉన్నతాధికారులు ఉత్తర్వులు పంపినట్లు అధికారులు తెలిపారు. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 205 మంది గిరిజన ఓటర్లు ఉన్నారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (68)మంది హాజరు కావాలి. శుక్రవారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 124 మంది హాజరయినట్లు, అందులో కొంతం మంది సంతకాలు పెట్టలేదని అధికారులు తెలిపారు. నిభందనల ప్రకారం కోరం ఉండడంతో అధికారులు గ్రామ సభను నిర్వహించారు.

నేడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

మహాముత్తారం, మార్చి28 (నినాదం న్యూస్): ఈ నెల 29న పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు పర్యటించనున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వివిధ జిల్లాలు పర్యటించనున్నారని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీలు ఉద్యోగులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా ఈనెల 29నపెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన జిల్లాలోని ఎస్సీ ఎస్టీ దళిత అంబేద్కర్ యువజన సంఘాలను కోరారు.

ఇసుక క్వారీతో గిరిజనులకు ఉపాధి

-పెసా మోబలైజర్ మడి శోభన్ బాబు

మంగపేట, మార్చి 28 (నినాదం న్యూస్) : ఇసుక క్వారీతో గిరిజనులకు ఉపాధి కలుగుతుందని వాడగూడెం గ్రామం పెసా మోబలైజర్ మడి శోభన్ బాబు అన్నారు. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలల

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

చేవెళ్ల, మార్చి 28(నినాదం న్యూస్): వక్ఫ్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం జుమా ప్రార్థనలకు వెళ్లే ముస్లింలు కుడి చేతికి నల్లటి బ్యాండ్ ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ కాలనీలో గల మస్జిద్-ఎ-ఇబ్రహీంలో స్థానిక యువకులు, కమిటీ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లును సవరణ చేయడం సరికాదని తెలిపారు. ముస్లింల మసీదులు, ఈద్ గాహ్ లు, మదర్సాలు, దర్గాలు, ఖబరస్తాన్ ల ఉనికి కనమరుగయ్యేలా కేంద్రం తీసుకువస్తున్న సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మౌలానా అక్తర్ ఆలం, లియాఖత్ , రఫి, ఫరీద్, సమీరుద్దీన్, అజ్హర్, మోసిన్, ఇలియాస్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్

మహేశ్వరం, మార్చి 28 (నినాదం న్యూస్): డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల ధ్రువీకరణపత్రాలు వెంటనే ఇవ్వాలి బండ్లగూడ మండలం డిప్యూటీ ఎమ్మార్వో రాధికకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు యువకులకు నిరుపేదలకు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ రెనువలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంకమ పథకాలకు ఈ అవసరము గల ఆదాయం, క్యాస్ట్ సర్టిఫికెట్, స్థానిక సర్టిఫికెట్, అధికారులు సిబ్బంది, మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని తలపెట్టిన కొత్త పథకం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువకులకు ఉపాధి లేనివారికి ప్రభుత్వం నుంచి కాస్త సహకారం అందుతుందని ఆశతో పెట్టుకుటున్న రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తుల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులానికి చెందిన వారికి కుల ధ్రువపత్రాలు వెంటనే ఇవ్వాలని డివైఎఫ్ఐ నాయకులు బండ్లగూడ డిప్యూటీ ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ నాయకులు శ్రీను రాజేందర్ మహేష్ మురారి తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ జంటలకు.. డిపాజిట్ బాండ్లు అందజేత

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి28,(నినాదం న్యూస్): ఉప్పల్ నియోజక వర్గం నాచారం డివిజన్ ఎర్ర గుంట కి చెందిన విజయ్ కుమార్ లక్ష్మి, వెంకటేష్ శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారు. ఇద్దరు జంటలకు షెడ్యల్డ్ కులాల నుండి మంజూరు ఐన 2 లక్షల 50 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయం లో. ఆయన చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, ఎస్సి డిపార్ట్మెంట్ పండు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మహేశ్వరం, మార్చి 28 (నినాదం న్యూస్): నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని దేవరకొండ శ్రీశైలం చౌరస్తా రోడ్ లైన్ వద్ద వంగూర్ పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎస్సై పి. మహేందర్ ఆదేశం మేరకు ఏఎస్ఐ పి. వెంకటయ్య, ఎం. జె హరి, కే. రమేష్, శేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని సూచించారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైన ర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ మార్పిడి చేస్తే చట్టరీత్య నేరమని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని హెచ్చరించారు. రాంగ్ రూట్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనం ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులోని ప్రతిభను వెలికితీయాలి

- వెల్స్ఫన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ కాంపిటీషన్

చేవెళ్ల, మార్చి 28 (నినాదం న్యూస్): విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహించేందుకే విల్సన్ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతుందని వెల్ఫేర్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ అన్నారు. శుక్రవారం వెల్సన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ సహకారం తో షాబాద్ మండలం, హైతాబాద్ జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయిలో క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విల్సన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ కే.సురేఖ పాల్గొన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత విద్యార్థులకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం వెల్ఫేన్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ సురేఖ జిల్లాస్థాయి క్విజ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. షాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు మొదటి బహుమతి గెలుపొందగా చేవెళ్ల మండలం ఉరెళ్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, వెల్ఫేన్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

- నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి.

బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు

ఎన్.నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవస్వామి కల్యాణ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి28(నినాదం న్యూస్): కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ హనుమాన్ దేవాలయం లో జరిగిన చెన్నకేశవ స్వామి కళ్యాణం వేడుకల లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని కోరున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, బైరి నవీన్ గౌడ్ , భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లారా కష్టపడి చదవండి

- ఎంబీబీఎస్ చదివితే ఖర్చు బాధ్యత నాదే..
- గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి28(నినాదం న్యూస్): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో గల శ్రీనికేతన్ ప్లే స్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేట్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఎంబీబీఎస్ సాధించిన వారికి తానే స్వయంగా ఫీజు మొత్తం చెల్లిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నారహింహా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నెమలి రవి, ఉస్మాన్ ,కాలనీ ప్రెసిడెంట్ నర్సింహా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థిక భరోసా..

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను ఆశ్రయించారు. వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అల్లుకుటూర్ ముత్తు కు రెండు లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి28(నినాదం న్యూస్): కాప్రా సర్కిల్ కుషాయిగూడ దేవస్థానం యొక్క హుండీలు దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి సిహెచ్ ప్రణీత్ కుమార్ సమక్షం లో లెక్కించగా 7,19,955 రూపాయలు ఆదాయం రావడం జరిగినది. ఇట్టి హుండీల లెక్కింపు నందు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి యం. వీరేశం, తాళ్ళ వెంకటేష్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రఘుపతి గౌడ్, ఆర్.కే. లక్ష్మీ నారాయణ, అమరా చారి, ఉమా సేవకురాలు, మహిళా సభ్యులు మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పురాతన నాణేల ఉచిత ప్రదర్శన అభినందనీయం

- ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

కొడంగల్, మార్చి 28 (నినాదం న్యూస్): కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన పురాతన నాణేల ఉచిత ప్రదర్శన అభినందనీయమని, అడిగిన వెంటనే తమ కళాశాల కు సమయం ఇచ్చిన నస్కంటి నాగభూషణం కి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నస్కంటి నాగభూషణం వివిధ దేశాలు, ప్రాంతాలు తిరుగుతూ సేకరించిన నాణేలు, సముద్రంలో లభించే ముత్యాలు, గవ్వలు, ఆల్చిప్పలు, కోరల్స్, సముద్రపు నక్షత్రాలు, నత్తగుల్లలు ప్రదర్శనకు ఉంచారు. పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు మరికొన్ని పాఠశాల ల విద్యార్థులు ఉచిత ప్రదర్శనను తిలకించారు. ఈ ప్రదర్శన లో పురాతన కాలంలో,వివిధ ప్రాంతాల్లో ఉపయోగించే నాణేలను,వాటి తయారీ విధానాన్ని నస్కంటి నాగభూషణం విద్యార్థులకు వివరించారు. రాజుల కాలం నాటి అణాలు, ఒక్కపైసా, రెండుపైసలు, రూపాయి వంటి తదితర నాణేలు తయారు చేసిన సంవత్సరం వారిగా విద్యార్థులు చూశారు. ప్రదర్శన కు ఉంచిన నాణేలలో అల్యూమినియం, నిక్కల్, రాగి, ఇత్తడి, వెండి వంటి తదితర లోహాలతో తయారు చేసిన నాణేలను విద్యార్థులకు చూయిస్తూ, వాటి వాడకం తదితర అంశాలను వివరించారు. మరోవైపు ప్రదర్శన కు ఉంచిన సముద్రంలో లభించే రకరకాల ఇసుక, చిన్నపాటి రంగురంగుల రాళ్ళు, శంఖములు గురించి విద్యార్థులకు వివరించారు. కనుమరుగవుతున్న సముద్రపు సంపదను తిలకించిన విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ, వస్తుప్రదర్శన శాలలో చూసినంత అనుభూతి కలిగిందని, కనుమరుగైన ఇలాంటి పురాతన నాణేలు, సముద్రంలో లభించే అనేక వస్తుసంపద కళ్ళముందు చూయించి న, వాటిని సేకరించిన నాగభూషణం, కళాశాల ప్రిన్సిపాల్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ప్రిన్సిపాల్ రఫియా ఖానమ్,చరిత్ర అధ్యాపకులు సోమ్లనాయక్, కోఆర్డినేటర్ రాంబాబు,నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ అందుబాటులోఉంటా..

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని వివరించారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నరసింహులు

జవహర్‌నగర్, మార్చి 28 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నిమ్మల నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 25, 26 ,27 తేదీలలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు నిజామాబాదులో ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలోనే వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా నాయకులను పరిశీలించి సభ్యత్వము పోరాటాలు, ఉద్యమాలు చూసి జిల్లా నాయకత్వానికి జిల్లా కార్యదర్శిగా ఉన్న నిమ్మల నరసింహులును రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిమ్మల నరసింహులు మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా ఉన్న నాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తీసుకోవడం ఎంతో ఆనందం కలిగించిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకత్వానికి తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి పద్మా మేడం మేడ్చల్ జిల్లా కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. నాపై ఈ నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు యావత్ తెలంగాణ రైతాంగానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, రైతాంగ సమస్యల పట్ల పోరాటానికై ముందు ఉండి నడుస్తానని ముఖ్యంగా మేడ్చల్ జిల్లా రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేస్తూ వారిని నమ్మకాన్ని బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా రైతాంగ సమస్యలపై, తెలంగాణ రాష్ట్ర రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని తెలిపారు.

ఉగాది పురస్కారం అందుకున్న సామాజిక సేవకుడు సురేష్

అల్వాల్, మార్చి 28 (నినాదం న్యూస్): భారత్ టుడే న్యూస్ మరియు ఇతర సంస్థలు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు 2025 కార్యక్రమం డైమండ్ పాయింట్ క్లాసిక్ గార్డెన్స్ బలంరాయి లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులకు వ్యాపార వేత్తలకు సమాజ సేవకులకు మరియు ఇతర రంగాల ముఖ్యులకు ఉగాది పురస్కారాల అవార్డ్స్ అందజేశారు. మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ ఈ అవార్డు అందుకోవడం జరిగింది.

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- కొలను శ్రీనివాస్ రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. మరికొందరు ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలను పరిష్కరించినందుకుగాను కృతజ్ఞతగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అన్ని వేళలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంలో పాల్పంచుకుంటానని భరోసా ఇచ్చారు.

సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ

- తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్) : మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని అన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన

బరువు ఉండడం వంటి అంశాలను తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టీఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

వారసంత వేలానికి అనూహ్య ధర

వెల్గటూర్, మార్చి28 (నినాదం న్యూస్): వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహించే వార సంత వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియకు గతంలో ఎన్నడూ లేనంతగా అనూహ్య ధర పలికింది. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వారసంత వేలానికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఎనిమిది మంది వేలంలో పాల్గొనగా వేలంలో పోటా పోటీగా సాగిన నేపథ్యంలో రెండు లక్షల యాభై వేల రూపాయలకు వెల్గటూర్ కి చెందిన గాజుల చంద్రయ్య టెండర్ దక్కించుకున్నారు. జూపాక కిరణ్,గాజుల చంద్రయ్య వేలం పాటలో పోటా పోటీగా పాల్గొన్నారు. గతంలో లక్షా నలభై వేల రూపాయలకు పాడిన వేలం పాట నేడు లక్షా పది వెలు పెరగడం విశేషం. వార సంత వేలానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు గ్రామ పంచాయితీకి టెండర్ వేసారు. వేలంలో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి శేఖర్,ఎంపీడీవో వేంకటేశ్వర రావు, కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది పంబాల సతీష్,లకుమల్ల సాయి పాల్గొన్నారు.

జయంతి ఏర్పాట్లపై పర్యవేక్షించిన

అదనపు కలెక్టర్ బీఎస్ లతా

మల్యాల, మార్చి 28 (నినాదం న్యూస్): జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో ఏప్రిల్ 11 నుండి మూడు రోజులపాటు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల పనులను ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆర్డీ ఓ మధుసూదన్ ,తాసిల్దార్ మునీందర్ ,పర్యవేక్షకులు సునీల్ ,ఆర్ ఐ తిరుపతి, తదితరులు ఉన్నారు.

గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్

కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్) : శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందం కి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి.హెచ్డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రణవ్
- కొత్తపల్లి మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు

జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని అలాంటి రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ తెలిపారు. ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి మసీదులో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్, కోటి మాట్లాడుతూ, ముస్లిం లకు పరమ పవిత్రమైన పండగ రంజాన్ అని కఠిన ఉపవాస దీక్ష చేస్తూ పండుగను భక్తిశ్రద్ధలతో వారు జరుపుకుంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సజ్జు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కొత్తపల్లి ముస్లిం పెద్దలు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన కోరపల్లి యాదవ కులస్తులు

- భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి పూజలు

జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్): ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పోచమ్మ తల్లి బోనాల పండుగను కోరపల్లి యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బోనాల సందర్భంగా ప్రతి ఇంటి గడప నుండి పోచమ్మ తల్లి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ వందలాది మంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండడంతో పాటు పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళల నృత్యాలు డప్పు చప్పుల మధ్య డిజె సాంగ్ లతో నృత్యాలు చేస్తూ గ్రామంలో నడిబొడ్డున కొలువుదీరిన భూలక్ష్మి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకుని పోచమ్మ తల్లికి

బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యాదవ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ తల్లి బోనాలకు కుటుంబ సభ్యులందరూ తరలిరావడంతో పండుగ వాతావరణం కనబడ్డది.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం
- మార్కెట్ కార్మికులకు లైసెన్సులు జారీ

జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే కార్మికులకు రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల ఆదేశాల మేరకు హమాలీ తాడ్వాయి కార్మికులకు లైసెన్సులను జారీ చేసిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలి దాడువాయి కార్మికులకు వారికి సంబంధించిన లైసెన్సుల విషయంలో పాలకవర్గం లేక కొద్ది రోజులుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన వారు కార్మికులకు తక్షణమే

లైసెన్సులు జారి చేయవల సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను చేతుల మీదుగా కార్మికులకు లైసెన్సులను అందజేసినారు. కార్మికులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఘనంగా సత్కరించి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే రైతు సోదరుల శ్రేయస్సు కోసం కార్మిక సోదరుల కోసం బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని రైతు సోదరులకు కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా, హమాలి దాడువై సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రావు కార్మికులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ విధానం

- బీజేపీ కుట్రలను ప్రజలకు తెలపండి
- అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశంలో ప్రణవ్

జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) : దేశంలో మతాన్ని అడ్డం పెట్టుకుని బిజెపి పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని కమలాపూర్ వీణవంక జమ్మికుంట పట్టణాల్లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపుమేరకు ఏప్రిల్ రెండో తారీకు నుండి గ్రామస్థాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని దీంట్లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు బయట బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని దీన్ని ప్రజల్లోకి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని త్వరలో నిర్వహించే పాదయాత్రతో ప్రజల్లో బిజెపి చేస్తున్న కుట్ర పూరితమైన చర్యలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్ గౌడ్ మండలాధ్యక్షుడు పరశురాం మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య గూడెపు సారంగపాణి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య నాయకులు బాలసాని రమేష్ మోటం కుమారస్వామి మాట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- రాష్ట్రంలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

కరీంనగర్, మార్చి 28 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరానికి వెంటనే మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలతో పాటు మీడియాలో వస్తున్న అనారోగ్యకమైన భాష నియంత్రణ కు రిటైర్డ్ జడ్జీతో మీడియా కమీషన్ అవసరమని అన్నారు. శుక్రవారం వేములవాడలోని మున్నూరుకాపు సంఘం భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గం మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ఐఏఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ..జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే మూడు సార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రజాస్వామ్యబద్ధంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడే యూనియన్ అని అన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాజన్న–సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేశారు. వేములవాడ నియోజకవర్గం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని కోరుతూ మహాసభ తీర్మానించింది. వేములవాడ నియోజకవర్గ కమిటీ ఎన్నిక. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగరి కరుణాకర్, కార్యదర్శిగా సుంకరి నరేందర్, కోశాధికారిగా బోప్ప బిక్షపతి, ఉపాధ్యక్షులుగా అవధూత శ్రీధర్, కవ్వాల సురేందర్, ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శులుగా గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, గోపు ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు చల్లా రమేష్, వాసం వెంకటస్వామి, ఎగుమంటి మూర్తి రెడ్డి, కళ్యాడపు వెంకటమల్లు, చక్రహరి దేవేందర్ రాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నడిగట్ల బిక్షపతి, సయ్యద్ షబ్బీర్ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రామంచ భరత్‌కు ఢిల్లీలో సన్మానం

జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) : ప్రముఖ ధూమ్ దాం కళాకారుడు, కవి, గాయకుడు, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ కు ఢిల్లీలో శుక్రవారం ఘన సన్మానం చేశారు. ఇండియన్ కరెన్సీ నోట్ల మీద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం సుమారు 100 మంది తెలంగాణ కళాకారులతో ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పలువురు తెలుగు రాష్ట్ర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని స్థాపించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ఆనాడు పరాయి పాలనలో ఉన్న మన దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులని సరిదిద్ది, దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల మీద తప్పకుండా ముద్రించాలని అన్నారు. అనంతరం ధూమ్ దాం లో పాల్గొన్న కళాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, అప్పలనాయుడు, ప్రసిద్ధ ధూంధాం కళాకారులు ఏపూరి సోమన్న, వొల్లాల వాణి, చెరుకు మల్లిక, రేలారే గంగ, ముక్కెర సంపత్, గట్టగల్ల సంజీవ, మా పల్లె శంకర్, గ్యార యాకయ్య, రేలారే గంగ దెబ్బట పుష్పలత, మేకల శ్రావణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతే దేశానికి విలువైన సంపద

- రక్తదానం మహోన్నత కార్యం.. అన్ని దానాల్లో కేల్లా గొప్పదానం రక్తదానం
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్): యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ, నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి



అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

ఎస్ఎస్ గార్డెన్‌లో దావత్ ఎ ఇఫ్తార్

కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్) : బొమ్మకల్లోని, ఎస్ఎస్ గార్డెన్స్ లో రంజా న్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా... లైలతుల్ ఖాదర్ ని పురస్కరించుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దావత్–ఎ–ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, మసీద్ ఇమామ్లు, ముస్లీం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఈ చిట్కాలను పాటిస్తే మీ కళ్లకు ఢోకా ఉండదు..

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. కానీ నేటి డిజిటల్ యుగంలో చాలా మంది కంటి చూపు సమస్య బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా కళ్లద్దాలను వాడుతున్నారు. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య వస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక కంటి చూపును మెరుగు పరిచే పోషకాహారాలను తినాల్సి ఉంటుంది. వాటిల్లో బ్రొకలి మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. అలాగే కాలిఫ్లవర్, జామ పండ్లు, ఉసిరికాయలు, క్యారెట్లు వంటి ఆహారాల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో విటమిన్లు ఎ, సి, కెరోటిన్, లుటీన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి.

నీళ్లు ముఖ్యం..

డిజిటల్ తెరలను చూడడంతోపాటు రోజంతా బయట ఎండలో తిరిగే వారి కళ్లు త్వరగా పొడిబారి పోతుంటాయి. దీంతో కళ్లు ఎరుపెక్కి దురదలు వస్తాయి. కళ్లు మంటలుగా కూడా ఉంటాయి. అలాంటి వారు కళ్లతో వస్తువులను సరిగ్గా చూసేందుకు కూడా కొన్ని సార్లు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఈ సమస్యలు ఉన్నవారు నీళ్లను అధికంగా తాగాలి. రోజుకు కనీసం 6 నుంచి 8 గ్లాసుల నీళ్లను తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో కళ్లు పొడిబారకుండా చూసుకోవచ్చు. ఇక చాలా మంది నిత్యం ఏసీల్లో గడుపుతుంటారు. ఆఫీసుల్లో పనిచేస్తుంటారు కనుక ఏసీల్లో ఉంటారు. దీంతో అక్కడి వాతావరణం పొడిగా మారుతుంది. దీని వల్ల కూడా కళ్లు పొడిబారుతాయి. కనుక ఏసీల్లో ఎక్కువగా గడిపే వారు ఆ సమయాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది. లేదంటే దీర్ఘకాలికంగా కంటి చూపు విషయంలో సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

ఏసీల్లో ఉండేవారు..

అయితే ఏసీల్లో కచ్చితంగా ఉండాల్సిందే అనుకునే వారు రూమ్‌లో హ్యూమిడిఫైర్‌ను పెట్టుకోవాలి. ఇది వాతావరణంలో తేమను అలాగే ఉంచుతుంది. దీంతో కళ్లపై ప్రభావం పడదు. కళ్లు పొడిబారకుండా ఉంటాయి. ఇక కొందరు కళ్లు దురదగా ఉంటే తరచూ నలుపుతుంటారు. దీని వల్ల కళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇలాంటి సమస్య ఉన్నవారు తమకు సమీపంలో ఉన్న కళ్ల డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో వారు కళ్ల డ్రాప్స్ ఇస్తారు. వాటిని వాడితే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అంతేకానీ కళ్లను నలపకూడదు. అలాగే దుమ్ము, ధూళి వాతావరణంలో ఉండే వారు, ద్విచక్ర వాహనాలపై ఎక్కువగా తిరిగే వారు కచ్చితంగా కళ్లకు రక్షణగా గ్లాసెస్‌ను ధరించాలి. వాహనాలపై వెళితే హెల్మెట్ ధరించాలి. దీని వల్ల కళ్లు కూడా సురక్షితంగా ఉంటాయి.

20- 20-20 రూల్ పాటించాలి..

మీరు రోజూ కంప్యూటర్లు, ఫోన్లను ఎక్కువగా వాడేవారు అయితే వాటి వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ఇలా చేస్తే కళ్లపై పడే అధిక భారం, ఒత్తిడి తగ్గుతాయి. కళ్లు రిలాక్స్ అవుతాయి.

మొలకలను తింటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా..?

ప్రస్తుతం మన జీవన విధానం పూర్తిగా యాంత్రికం అయిపోయింది. దీని వల్ల చాలా మంది అధిక బరువు బారిన పడుతున్నారు. దీన్ని తగ్గించుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చాలా మందికి అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వ్యాయామం చేయడం, ఇతర సూచనలు పాటించడం చేస్తుంటారు. కానీ పోషకాల విషయంలోనే సరైన ఆహారాన్ని తీసుకోరు. ఆరోగ్యం కోసం పోషకాలు కలిగి ఉండే ఆహారాలను తీసుకోవడం తప్పనిసరి. పోషకాల విషయానికి వస్తే మొలకల్లో ఉన్నన్ని పోషకాలు ఇతర ఏ ఆహారాల్లోనూ ఉండవనే చెప్పాలి. మొలకలను తినాలని చాలా మంది సూచిస్తుంటారు కూడా. పోషకాహార నిపుణులు కూడా ఇదే విషయం చెబుతుంటారు.

ఇలా తయారు చేయాలి..

శనగలు, పల్లీలు, మెంతులు, అవిసె గింజలు, బార్లీ గింజలు, పెసలు వంటి అనేక దినుసులు, గింజలు, విత్తనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పెసలను చాలా సులభంగా మొలకెత్తించి తినవచ్చు. ఒక రాత్రంతా పెసనలను నానబెట్టాలి. సుమారుగా 12 గంటల పాటు పెసలు నానిన తరువాత వాటిని తీసి ఒక శుభ్రమైన వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని చీకటిగా ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పొడి వాతావరణం ఉండాలి. ఇలా చేస్తే 1 నుంచి 2 రోజుల్లో మొలకలు వస్తాయి. ఇలా అన్ని రకాల గింజలను మొలకెత్తించి తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. మొలకలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది.



నేరుగా తినకూడదు..

మొలకల్లో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. మొలకలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మొలకలతో వంటలు, సలాడ్స్ వంటివి చేసుకుని కూడా తినవచ్చు. మొలకలు తయారయ్యాక నేరుగా అలాగే తినకూడదు. ముందుగా వాటిని కాస్త కడగాలి. లేదంటే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది నేరుగా మన శరీరంలోకి చేరుతుంది. ఆరోగ్య సమస్యలను కలగజేస్తుంది. మొలకలు తయారు అయ్యాక వాటిని కడిగి నీళ్లు లేకుండా చేసి పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా అందులోనే కాస్త కారం,ఉప్పు చల్లి తినవచ్చు. మొలకల్లో విటమిన్లు ఎ, బి1, సి, బి6, కె ఉంటాయి. వీటితోపాటు క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నిషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

అనేక పోషకాలు..

మొలకల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీర నిర్మాణానికి దోహదం చేస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మొలకలను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. మొలకల్లో అనేక ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. దీని వల్ల ఉదయం మొలకలను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎప్పుడూ నీరసం, అలసట అనేవి రావు. మొలకల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినలేని వారికి మొలకలు ఒక వరం అనే చెప్పవచ్చు ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. ఇలా మొలకలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నిద్రలో గురక పెడుతున్నారా.. చిట్కాలతో చెక్ పెట్టేయండి..!

చాలా సాధారణమైన సమస్య. ఇది బాధిత్తున్నే కాకుండా ఇతరుల్ని కూడా ఇబ్బంది పెట్టే సమస్య. నిద్రలో గాలి పీల్చుకొంటున్నప్పుడు కొండనాలుకతో పాటు అంగిటిలోని మెత్తని భాగం కూడా అధిక ప్రకంపనలకు లోనైనప్పుడు గురక వస్తుంది. కొందరిలో ఇవి గాలి మార్గాలను పూర్తిగా లేదా అసంపూర్తిగా మూసివేసి నిద్రలేమికి కారణం అవుతుంది. గురక ను చాలామంది పట్టించుకోరు. చూసేందుకు సాధారణంగా కనిపించే సమస్యే అయినా.. పక్కనున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. దాంతో వారంతా నిద్రపోయేందుకు బ్బందిపడుతుంటారు. కానీ, వాస్తవానికి గురక అనేది తీవ్రమైన వైద్య సమస్య. ఇది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియాకు సంకేతమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో ఈ సమస్య అకాల మరణాలకు దారి తీస్తుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం.. అబ్ స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా హైబీపీ, గుండెజబ్బులు, స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్, డిప్రెషన్‌తో పాటు ముందస్తు మరణాలకు దారి తీస్తుంది. ప్రకారం.. ఎవరైనా పగటిపూట అధికంగా నిద్రపోయినా.. తరుచుగా లేదంటే.. భారీగా గురకపెడుతున్నట్లుగా గుర్తిస్తే.. వైద్య సహాయం అవసరం. ఎందుకంటే ఈ దశ గురక మిమ్మల్ని ప్రాణాంతక వ్యాధుల ప్రమాదంలో పడేస్తుంది. గురకను నివారించేం దుకు పలు చిట్కాలున్నాయి. వీటితో సమస్యను నివారించుకోవచ్చు. వెనుకకు తిరిగి పడుకోవడం వల్ల నాలుక, గొంతులోని ఇతర కణజాలాల ద్వారా వాయుమార్గం అడ్డుకుంటుంది. కాబట్టి, పక్కకి తిరిగి పడుకోవడానికి ప్రయత్నించండి. ఇది శ్వాస ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఫలితంగా గురక తగ్గుతుంది. రాత్రి పడుకునే ముందు భారీ భోజనం తినడం.. మద్యం సేవించడం వల్ల గొంతు కండరాలు సడలించబడతాయి. ఇది కూడా గురకకు కారణమవుతుంది. కాబట్టి నిద్రపోవడానికి కనీసం 3 గంటల ముందు భోజనం పూర్తి చేసుకోవడం మంచిది. ఇక మద్యానికి దూరంగా ఉండడం ఇంకా బెటర్. ఇక ధూమపానం గొంతు, శ్వాసనాళంలో వాపునకు కారణమవుతుంది. దాంతో గురకకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితిలో.. ధూమపానం మానేయడం వల్ల గురక సమస్య తగ్గడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక బరువు ఉన్నవారు కూడా గురక పెట్టే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితిలో బరువు తగ్గడం వల్ల వాయుమార్గాలపై కొవ్వు ఒత్తిడి తగ్గుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

ప్రపంచాన్ని ఏలుతున్న పతంజలి

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పతంజలి యోగాపీఠ్, ఇతర సంస్థల ద్వారా పేదలకు విద్య, ఆరోగ్యం, సహాయం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. పతంజలి భారతీయ సంస్కృతి, యోగా, ఆయుర్వేదాన్ని పునరుద్ధరించడమే కాకుండా దానికి ప్రపంచ గుర్తింపును కూడా ఇచ్చింది. దాని ఆధ్యాత్మిక, సాంస్కృతిక సహకారాలు లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చాయి.. పతంజలి కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉద్యమం కూడా. ఇది లక్షలాది మంది ప్రజల జీవితాలను ఆరోగ్యంగా, సమతుల్యంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో పతంజలి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించడమే కాకుండా ప్రపంచ స్థాయిలో వాటికి గుర్తింపును కూడా ఇచ్చింది. అంతర్జాతీయ బ్రాండ్లు లాభనష్టాలపై మాత్రమే దృష్టి సారిస్తుంటాయి. కానీ పతంజలి తన బ్రాండ్‌లో భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను కలుపుకుంటుంది. పతంజలి స్వావలంబనకు ప్రాధాన్యత ఇస్తుంది. పాశ్చాత్య వినియోగదారుల మాదిరిగా కాకుండా, పతంజలి భారతదేశ సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది.

పతంజలి ఆధ్యాత్మిక లక్ష్యం:

స్వామి రాందేవ్ నాయకత్వంలో పతంజలి యోగపీఠ్ యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యాన్ని ప్రజలకు వ్యాప్తి చేయడానికి కృషి చేసింది. యోగా ద్వారా శరీరాన్ని మనస్సును ఆరోగ్యంగా ఉంచుకునే సంప్రదాయాన్ని ఆయన ఆధునిక శాస్త్రంతో కలిపారు. దీని నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. పతంజలి యోగా శిబిరాలు, టీవీ కార్యక్రమాలు లక్షలాది మంది సహజమైన, సమతుల్య జీవితాన్ని గడపడానికి ప్రేరణనిచ్చాయి.

సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించడం:

గత కొన్ని దశాబ్దాలుగా పాశ్చాత్య జీవనశైలి ప్రభావం కారణంగా భారతదేశ సాంప్రదాయ వైద్య విధానాలు, ఆరోగ్య పద్ధతులు వెనుకబడిపోయాయి. కానీ పతంజలి ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యాన్ని మళ్లీ ప్రాచుర్యంలోకి తీసుకురావడం ద్వారా భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి కృషి చేసింది. ఆయుర్వేద మందులు, మూలికా ఉత్పత్తులు, సహజ జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా పతంజలి తన భారతీయ మూలాలను బలోపేతం చేసుకుంది.

ఆధునిక ఆరోగ్యం, జీవనశైలిపై ప్రభావం:

స్వామి రాందేవ్ యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, సహజ జీవనశైలి భావనను కూడా ప్రచారం చేశారు. ఆయన బోధనలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక శాంతి, ఆధ్యాత్మిక పురోగతికి మార్గాన్ని కూడా చూపుతాయి. వేలాది మంది అతని యోగా సెషన్లకు హాజరవుతారు. మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, ఇతర వ్యాధులలో మెరుగుదల చూస్తారు.

పతంజలి పాత్ర ప్రత్యేకత:

పతంజలి భారత మార్కెట్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా తన ఉనికిని చాటుకుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలలో యోగా, ఆయుర్వేదం గురించి అవగాహన పెంచడంలో పతంజలి ముఖ్యమైన పాత్ర పోషించింది. పతంజలి ఉత్పత్తులు ఇప్పుడు 20కి పైగా దేశాలలో అందుబాటులో ఉన్నాయి.

ఎఫ్‌డీ ఖాతాదారులకు అలెర్ట్

భారతదేశంలోని ప్రజలకు ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా నిలుస్తున్నాయి. పెట్టుబడికి భరోసాతో రాబడికి మంచి హామీ ఉండడంతో ప్రజలు ఎక్కువగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వైపు ఆసక్తి చూపుతున్నారు. అయితే బ్యాంకులు ఇటీవల కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రత్యేక స్కీమ్స్ ప్రవేశపెట్టి అదిరిపోయే వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఏయే ఏయే ప్రత్యేక స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయో? ఓసారి చూద్దాం. దేశంలో చాలా బ్యాంకులు ఇప్పుడు సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వరకు వడ్డీ రేట్లతో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అందిస్తున్నాయి. ఈ పరిమిత కాల ఎఫ్‌డీలు సాంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే మెరుగైన రాబడిని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొదుపును పెంచుకోవాలనుకునే పెట్టుబడిదారులకు అద్భుతమైన ఎంపికగా మారుతున్నాయని పేర్కొంటున్నారు. ఎస్‌బీఐ, ఐడీబీఐ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ %ఽ% సింధ్ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులు పోటీ వడ్డీ రేట్లతో ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్‌ను ప్రారంభించాయి. ఈ పథకాలు సాధారణ పెట్టుబడిదారులు, సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లతో సహా వివిధ వర్గాల పెట్టుబడిదారులకు ఉపయోగపడతాయి. అయితే ఈ పథకాల వడ్డీ రేట్లు కాలపరిమితితో పాటు పెట్టుబడిదారుడి క్లాసిఫికేషన్ ఆధారంగా మారుతూ ఉంటాయి.

ఎస్‌బీఐ అమృత్ వృష్టి

ఎస్‌బీఐకు సంబంధించిన అమృత్ వృష్టి సాధారణ పౌరులకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ రేటుతో 444 రోజుల ప్రత్యేక కాలపరిమితితో వస్తుంది. ఈ పథకం మార్చి 31, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ అమృత్ కలాష్ పథకం 400 రోజుల కాలపరిమితిని కలిగి ఉంది. సాధారణ పౌరులకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.60 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. ఈ ఆఫర్ మార్చి 31, 2025 వరకు చెల్లుతుంది.

ఐడీబీఐ ఉత్సవ్

ఐడీబీఐ బ్యాంక్‌నకు ఉత్సవ్ పేరుతో లాంచ్ చేసిన ఎఫ్‌డీ స్కీమ్ మెచ్యూరిటీ వ్యవధి ఆధారంగా మారుతూ ఉండే వడ్డీ రేట్లతో వస్తుంది. పెట్టుబడిదారులు ఈ పథకాన్ని మార్చి 31, 2025 వరకు పొందవచ్చు.

ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ ఐఎన్‌డీ సుప్రీం, ఐఎన్‌డీ సూపర్ ఎఫ్‌డీలను అందిస్తుంది. ఇండియన్ బ్యాంక్ ఐఎన్‌డీ సుప్రీం 300 రోజులు, ఐఎన్‌డీ సూపర్ 400 రోజుల వ్యవధితో ఎఫ్‌డీ పథకాలను లాంచ్ చేసింది. ఈ పథకాల్లో సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2025గా ఉంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పెషల్ ఎడిషన్ ఎఫ్‌డీ 35 నెలల కాలపరిమితికి అధిక వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు వార్షిక వడ్డీ రేటు 7.35 శాతం పొందుతారు. సీనియర్ సిటిజన్లు 7.85 శాతం అంటే 0.50 శాతం ఎక్కువ రేటు పొందుతారు. ఈ పథకం మార్చి 31, 2025 వరకు అందుబాటులో ఉంటుంది.

పంజాబ్ సింధ్ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ

పంజాబ్ సింధ్ బ్యాంక్ వివిధ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీలకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. 333 రోజుల కాలపరిమితికి 7.20 శాతం, 444 రోజులకు 7.30 శాతం, 555 రోజులకు 7.45 శాతం, 777 రోజులకు 7.20 శాతం, 999 రోజులకు 6.65 శాతం వడ్డీ రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో నకిలీ వస్తువులు..

ఈ దాడిలో ఐఎస్ఐ మార్క్ లేకుండా విక్రయిస్తున్న 3500 కి పైగా ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇది మాత్రమే కాదు, ఈ ఉత్పత్తులపై నకిలీ ఐఎస్ఐ లేబుల్స్ కూడా ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో గీజర్లు, ఫుడ్ మిక్సర్లు, ఇతర రోజువారీ గృహోపకరణాలు ఉన్నాయి. ఇంటి నుండి ఆన్‌లైన్ షాపింగ్ క్రేజ్ పెరుగుతోంది. చాలా మంది ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలన్నా ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ అలాంటి ప్లాట్‌ఫారమ్‌లలో నకిలీ వస్తువులు దర్శనమిస్తున్నాయి. కానీ మీరు మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకు పొందుతున్న ఉత్పత్తులు నిజంగా అసలైనవా కాదా? మీరు ఎప్పుడైనా తెలుసుకోవడానికి ప్రయత్నించారా? గిడ్డంగి నుండి మీ ఇంటికి వస్తువులు చేరడం వెనుక ఏదో మోసం జరుగుతోంది. ఈ విషయాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గత కొన్ని రోజులుగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వివిధ ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తోంది. ఇప్పుడు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఢిల్లీ శాఖ మోహన్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న అమెజాన్ సెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గిడ్డంగులపై దాడి చేసింది. 15 గంటలకు పైగా కొనసాగిన దర్యాప్తు ఫలితాలు మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు.

అమెజాన్ నకిలీ ఉత్పత్తులు:

ఈ దాడిలో ఐఎస్ఐ మార్క్ లేకుండా విక్రయిస్తున్న 3500 కి పైగా ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇది మాత్రమే కాదు, ఈ ఉత్పత్తులపై నకిలీ ఐఎస్ఐ లేబుల్స్ కూడా ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో గీజర్లు, ఫుడ్ మిక్సర్లు, ఇతర రోజువారీ గృహోపకరణాలు ఉన్నాయి. దీని అర్థం ఈ ఉత్పత్తులన్నీ నకిలీవి, అంటే ఈ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నప్పుడు, నాణ్యత తక్కువగా ఉండటం వల్ల విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నకిలీ ఉత్పత్తులను అమ్మడం ద్వారా, కంపెనీలు మీ డబ్బుతోనే కాకుండా మీ జీవితాలతో కూడా ఆటలాడుతున్నాయని చెప్పడం తప్పు కాదు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ రూ.70 లక్షలు. ఢిల్లీలోని త్రినగర్‌లో ఉన్న ఫ్లిప్‌కార్ట్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కూడా దాడులు జరిగాయి. దాడి సమయంలో %దీ×ూ% బృందం %×ూ×% మార్క్, తయారీ తేదీ లేని ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బృందం దాదాపు రూ.6 లక్షల విలువైన 590 జతల స్పోర్ట్స్ ఫుట్‌వేర్‌లను స్వాధీనం చేసుకుంది.

ఒక నెల నుండి దాడులు:

గత ఒక నెలలో బీఐఎస్ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి కార్యకలాపాలను నిర్వహించి ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లక్నో, శ్రీపెరంబుదూర్‌లలో అనేక నాసిరకం వస్తువులను స్వాధీనం చేసుకుంది. బీఐఎస్ నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేదా కంప్లైయన్స్ సర్టిఫికేట్ (%జూజ%) లేకుండా ఈ ఉత్పత్తులను తయారు చేయడం, దిగుమతి చేసుకోవడం, పంపిణీ చేయడం, అమ్మడం నిషేధించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్
- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి, మార్చి 28, (నినాదం న్యూస్): మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు జిల్లా ఎస్పీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్వ మతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరాభావం, మానవత్వం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

పరీక్షకు 99.9 శాతం మంది విద్యార్థులు హాజరు
-జిల్లా విద్యాధికారి డి మాధవి

పెద్దపల్లి,మార్చి28(నినాదం న్యూస్): జిల్లాలో జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9 శాతం మంది విద్యా ర్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు.భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని తెలిపారు.3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను,జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని అన్నారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని,మొత్తం 99.9% హాజరు శాతం ఉందని,పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవంతంగా నడుస్తున్న
మహిళా టైలర్స్ శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి మార్చి 28 (నినాదం న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, మహి ళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్ కుట్టడం కోసం,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తో అదనపు నిధుల నుండి జిల్లాలో 3 చోట్ల ఏర్పాటు చేయబడిన మహిళా టైలర్స్ శిక్షణ కొరకు,13 మండలాల,అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు,శనివారం నుండి తేదీ (22/03/2025 -31/03/2025) నుండి నడుస్తున్న సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల,శ్రీరాంపూర్,ఎలిగేడు, జూలపల్లి,సుల్తానాబాద్,రూరల్ అర్బన్,కమాన్పూర్ ఆదివారహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్,రామగిరి, ముత్తారం,మంథని,రూరల్ అర్బన్, ఎన్టీపీసీ,విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం,పాలకుర్తి,ధర్మారం,పెద్దపల్లి, అర్బన్ రామగుండం అర్బన్ మండలాల వారికి గత 7 రోజుల నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఓ ఈరోజు పరిశీలించారు.

పెండింగ్ వేతనాలు
చెల్లించాలని ఎంపీడీవోకు వినతి
-ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్

సుల్తానాబాద్, మార్చి 28(నినాదం న్యూస్): గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్య క్షుడు ఆవు నూరి సతీష్ కుమా ర్ ఎంపీడీవో దివ్యదర్శన రావు కు వినతి పత్రం సమర్పించా రు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో ని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు గత ఐదు నెలలుగా రావడం లేదని, వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నార ని అన్నారు. అలాగే ప్రతి నెల వేతనాలు చెల్లించా లా చర్య లు చేపట్టాలని, లేని పక్షంలో వారితో కలి సి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషాడపు ముఖేష్, ఎద్దుల శంకర య్య,యాదాసి రమేష్ తోపాటు డిఎస్పి నాయకు లు పాల్గొన్నారు.

పి.సి.పియన్.డిటీ అడ్వైజరీ కమటీ సమావేశం

పెద్దపల్లి మార్చి 28 (నినాదం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో, పి.సి.పియన్.డి.టి.అడ్వైజరి కమిటి సమావేశంను డా.జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,కమీషనర్,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు.జిల్లాలో (31)స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు.ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు.15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశాము అని అన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు సహకారాన్ని అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్.డా.వి.వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్),డా.శ్రీదేవి, గైనకాలజిస్ట్,డా.రవీందర్ (పిడియాట్రిషియన్),శ్రీ కె.రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి,అధ్యక్షులు,శ్రీమతి సరస్వతి,జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి
-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

పెద్దపల్లి, మార్చి 28(నినాదం న్యూస్): పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు,సూచనలు అందించాలని, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు,జే.అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో,రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు,అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు,పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల,విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు.సజావుగా శాంతి భద్రతల నిర్వహణ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య,సురేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి మార్చి 28(నినాదం న్యూస్): మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు.అనంతరం సామూహిక ప్రార్థన జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు.ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు ఎంఏ హమీద్,జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్,మాజీ ఎసిపి హభిబ్ ఖాన్,జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ కైర్ అధ్యక్షులు సయీద్, ఎం.ఏ,మొయిద్ ఎం.ఎ.హది, జుబేర్, మసూద్ బేగ్,లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం,ఖలీల్,మతిన్,బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు,సోదరీమ ణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సయ్యద్ మొబినొద్దీన్, జావిద్,ఉప్పు రాజ్ కుమార్,ఖదీర్ ఖాన్,ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్రఫ్,మొకీం, ఆదిల్ ఖాన్,తౌఫిక్,రిజ్వాన్,జహీర్, జుబేర్,రఫీ,డాక్టర్ అజీజ్,ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్,సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి,పెంచాల శ్రీధర్,పూదరి చంద్రశేఖర్,వైద శ్రీనివాస్,పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్,బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు బీఆర్ఎస్ నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

కమీషన్ల కొరడాతో రెనె హాస్పటల్లో సింగరేణి కార్మికుడు మృతి

8ఇంక్లైన్ కాలనీ, మార్చి 28, నినాదం న్యూస్. 26-03-2025 రోజు అనగా బుధవారం మధ్యాహ్నము మోటార్ సైకిల్ పై రామగుండం-2 ఏరియాలోని ఓసిపి త్రీ ప్రాజెక్టుకు డ్యూటీకి వస్తున్న సమయంలో ఇద్దరు కార్మికులు రోడ్డు ప్రమాదానికి గురై వైద్య సదుపాయాల కొరకు గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ కు తీసుకువెళ్లగా అక్కడ కనీస సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు లేక ఉన్నత వైద్యం కొరకు సింగరేణి హాస్పిటల్ నుండి కరీంనగర్ రెనీ హాస్పటల్ కు రిఫర్ చేయగా ఆ హాస్పిటల్లో కూడా డాక్టర్ల నిర్లక్ష్యపు చర్యల వల్ల కాలు విరిగి గాయపడిన %వీణ% హైమద్ అనే కార్మికుడు 24 గంటల తర్వాత అనగా గురువారం రాత్రి 9:00 గంటలకు రెనీ హాస్పిటల్ కరీంనగర్ నుండి హైదరాబాద్ కు తరలించగా హైదరాబాద్ డాక్టర్లు ఈ వ్యక్తి చనిపోయి చాలాసేపు అయిందని చెప్పగా కుటుంబ సభ్యులు కుప్పకూలి కన్నీరు పెట్టుకున్నారు, కేవలం కమిషన్ల కొరకు కనీస వైద్య సదుపాయాలు లేని హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం వల్లే హైమద్ చనిపోయాడని తోటి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి హాస్పిటల్స్ ని సింగరేణి రిఫరల్ నుండి తొలగించి కార్మికుల ప్రాణాలు కాపాడుట కొరకు మంచి హాస్పిటల్స్ కు రిఫరల్ లేకుండా డైరెక్ట్ గా వెళ్లే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. చికిత్స పొందుతు న్న రెండవ కార్మికుడు శ్రీనివాస్ రెడ్డి కి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, సింగరేణి హాస్పిటల్స్ లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియ మించి కార్మికులు వారి కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసిం హారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

వకీల్ పల్లి గనిని తనిఖీ చేసిన డిడిఎంఎస్ మైనింగ్

8ఇంక్లైన్ కాలనీ, 28 మార్చి, నినాదం న్యూస్ : వకీల్ గని ని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ బానోతు వెంకన్న తనిఖీ చేశారు. ముందుగా వారు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, మరియు ఎల్ హెచ్ డీ పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీ లో రక్షణ పై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణ పై ప్రణాళిక ను తయారు చేయడం పై, సంబంధిత అధికారులకు, సూపర్వైసర్ లకు శిక్షణ ను ఏర్పాటు చేయాలని డిడిఎంఎస్ మైనింగ్ బానోతు వెంకన్న సూచనలు సలహాలు ఇచ్చారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్ మరియు సర్వేయర్ రహమత్ అలీ పాల్గొన్నారు.

సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది

- వైద్యసాయం అందించడం అభినందనీయం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

8ఇంక్లైన్ కాలనీ, మార్చి 28, నినాదం న్యూస్: పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ 8 వ కాలనీ హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజీ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొండ్ర మాధవి స్టాలిన్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యబృందంచే గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు అనే సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు గుండెపోటుపై అవగాహన కల్పించడంతోపాటు వారికి ఉచిత పరీక్షలు చేయించాలనే ఆలోచన గొప్పదన్నారు. గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యవంతమైన జీవతం గడుపాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య శిభిరంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు...కార్యక్రమం లో డాక్టర్ కోడం ప్రవీణ్. మూకిరి రాజు. గుడెల్లి రాంచేందర్. మారెపల్లి శ్రీను. తాళ్ళ నరేందర్. పాషా.శ్రావణ్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

అనంద చారి సేవలు అమోఘమైనవి

మంథని మార్చి 28 (నినాదం న్యూస్): ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి సేవలు అమోఘమైవని మంథని మండల పంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ అధ్యక్షతన ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందచారి చేసిన సేవలు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఖానాపూర్ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ రమేష్ బాబు, మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఖానాపూర్ గ్రామ కారోబార్ అమ్మకుంటి శ్రీధర్, మల్టీపర్పస్ వర్కర్ ఆరెల్లి రిషి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజునే... యువకుడి దారుణ హత్య...!

- ప్రేమ వ్యవహారంలో యువకుడు సాయికుమార్ దారుణ హత్య
- ఓ వ్యక్తి బైక్ పై వచ్చి, సాయికుమార్‌ను గొడ్డలితో విచక్షణ రహితంగా నరికి, ఆపై పరార్

ఎలిగేడు,(సుల్తానాబాద్) మార్చి 28 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరీ తోట గ్రామంలో గురువారం రాత్రి 10 గంటల స మయంలో ఓ యువకుడు దారుణ హత్యకు గుర య్యాడు. ఆ యువకుని పుట్టినరోజు నాడే అతని ఆఖరి రోజు కావడం గ్రామం లో తీరని విషాదం నింపింది. స్థానికుల కథనం ప్రకారం... ముప్పిడి తోట గ్రామానికి చెందిన పూరెల్ల పరశు రాములు గౌడ్ , జ్యోత్స్న దంపతుల కుమారుడు సాయి కు మార్ గౌడ్ (17) చదువు మానేసి ఖాళీగా ఉంటు న్నాడు. అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల యువతితో గత రెండు సంవత్సరాలుగా పరిచ యం ఏర్పడి ప్రేమగామారింది.గురువారం సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆ యువతితో కలిసి పెద్దపల్లిలో కేక్ కట్ చేసి, వీరిద్దరూ వేడు కలను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు.అ నంతరం రాత్రి సమయంలో గ్రామ శివారులో తన స్నేహితులతో కలి సి జన్మదిన వేడుకలను నిర్వ హించుకొని, సరదాగా కాసేపు కూర్చుని తన స్నే హితులతో మాట్లాడుతుండగా యువతి తండ్రి నిందితుడు ముత్యం సదయ్య అనే వ్యక్తి ఓ బైక్ పై అక్కడికి వచ్చి, సాయికుమార్ ను వెనుక నుం చి గొడ్డలితో నరకడంతో వెంటనే సాయికుమార్ అక్కడి నుంచి పరుగులు తీశాడు.యువ కుడు సాయికుమార్ కొద్ది దూరం పరుగులు తీయడం తో గ్రామంలోని బొడ్రాయి మూల మలుపు వద్ద ఒకేసారి కుప్పకూలిపోయాడు. వెంటనే యువ కుడిని వెంటాడుతూ అక్కడికి వచ్చిన నిందితు డు సదయ్య విచక్షణ రహితంగా మళ్లీ సాయికు మార్ ను గొడ్డలితో దాడి చేశాడు.యువ కుడి స్నే హితులు, స్థానికులు అక్కడికి చేరుకోవడంతో నిం దితుడు సదయ్య గొడ్డలిని అక్కడే పడేసి, అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన సా యికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఘట న స్థలానికి పోలీసులు చేరుకొని, పరిశీలించి మృ తదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఇంతకుముందు తన కొడుకు పై రెండు సార్లు దాడి జరగడంతో తప్పించుకున్నాడని, యు వకుడు తండ్రి జూలపల్లి ఎస్సై కి ఫిర్యాదు చేసిన ప ట్టించు కోలేదని యువకుడి తల్లిదండ్రులు ఆవే దన వ్యక్తం చేశారు. పక్కా పథకం ప్రకారమే తన కొడుకును హత్య చేసినట్లుగా సాయికుమార్ తల్లి దండ్రులు మీడియా కు వెల్లడించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రామం లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసు బం దోబస్తునుఏర్పాటుచేశారు. మృతుడి కుటుంబ స భ్యుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న పెద్ద పల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్సై, పోలీస్ సిబ్బంది గ్రామంలోని పరిస్థితిని సమీక్షించారు.నిందితుడు సదయ్యను పోలీసు లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ప్రజల సౌకర్యార్థం ఆర్ఓ ప్లాంటు

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 28(నినాదం న్యూస్): జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయానికి, ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు.

ఏకశిలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

వరంగల్ బ్యూరో, మార్చి 28, (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులు గ్రాడుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ పాటవాలు కనబరిచి, అందరి మన్ననలు పొందారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. లేలేత వయస్సు చిన్నారుల్ని ఆయన అభినందించి, గోల్డ్ మెడల్, అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులను తక్కువ అంచనా వేయవద్దని, ఇపుడు పిల్లలు 5 జి జ్ఞానంతో పుడుతున్నారని, ఇలాంటి వేడుకలు జరిపి చిన్న పిల్లల్లో దాగిన వివిధ కలలను వెలికితీసి, ప్రపంచానికి చాటాలన్నారు. ప్రిన్సిపాల్ ఎండి. బాబా మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట, పాట, మాటల్లో తర్ఫీదు ఇవ్వాలని, ఆ మహా సంకల్పంతో చేసిన కార్యక్రమమేనన్నారు. గ్రాడ్యూయేషన్ డే సెలబ్రేషన్ చేద్దామని ప్రణాళిక తెలియజేయగానే ముందుకు వచ్చి శ్రమతో పిల్లల్ని కార్యోన్ముఖులుగా తయారుచేసిన యుకెజి మథర్ టీచర్ జయ కుమారిచ ప్లే వె ఇన్చార్జ్ ననీమా బేగం, వి. అనూష, కొరియోగ్రాఫర్ కందిక రాజులను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రవి కిరణ్, రెసిడెన్షియల్ ఇంచార్జ్ కొండేటి శ్రీనివాస్, అమర్, అరుణ్, పీఈటీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్... కన్నీటిమయం

- గరీబు బిడ్డకు మాయరోగం
- మృత్యువుతో పోరాడుతున్న ములుగుపల్లి యువకుడు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం
- దాతలు ముందుకురావాలని వేడుకోలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 28, (నినాదం): ఆర్థిక స్థోమత లేకున్నా.. కాయకష్టం చేసుకుని సంతోషంగా జీవిస్తున్న ఆ కుటుంబంలో క్యాన్సర్ మహామ్మారి కలకలం రేపింది. చేతికందిన కొడుకు ఆసరాగా నిలుస్తాడని గంపెడు ఆశలు పెట్టుకున్న ఆ తల్లిదండ్రులకు కన్నీరే మిగిల్చాడు. కష్టాల్లో కాస్త సాయం చేస్తాడని అనుకున్న కొడుకు క్యాన్సర్‌తో మంచానికే పరిమితం కావడం ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆస్పత్రి ఖర్చులకు చేతిలో అనాపైసా లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన బోనాల సంతోష్ అనే యువకుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన బోనాల బాబు కవితల ఏకైక పుత్రులు సంతోష్ ఇంటర్ వరకు చదుకుకున్నాడు. అయితే చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడంతో కుటుంబానికి ఆసరాగా నిలువాలనే ఆలోచనతో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే రెండు నెలల క్రితం సంతోష్ అనారోగ్యానికి గురికాగా ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోవడంతో క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారణ అయింది. విషయం తెలిసిన తల్లిదండ్రులు కుప్పకూలి పోయారు. చేతికందే కొడుకుకు కానరాని మాయరోగం వచ్చిందనే దిగులు తట్టుకోలేక పోయారు. ఎన్ని ఇబ్బందులు, ఎంత ఖర్చు అయినా తమ కొడుకును కాపాడుకోవాలనే తపనతో ఆస్పత్రుల చుట్టూ తిరగడం ప్రారంభించారు. అయితే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితులు ఉన్న ఆ తల్లిదండ్రులు తహతకు మించి ఆస్పత్రికి ఖర్చులు చేశారు. ఆస్పత్రుల్లో పరీక్షలకే సుమారు లక్ష మేర ఖర్చు చేయగా చేతిలో చిల్లిగవ్వలేకుండా పోయింది. వైద్య పరీక్షల్లో సంతోష్‌కు దవడ క్యాన్సర్‌గా వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రతి నెలా రూ.20వేల వరకు మందుల ఖర్చులే అవుతాయని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో చేసేది ఏమీ లేక హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ పథకం కింద జాయిన్ అయిన సంతోష్ చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నా కనీసం మందులు తీసుకోవడానికి చేతిలో చిల్లిగవ్వ లేని తల్లిదండ్రులు దాతల కోసం ఎదురుచూపులు మొదలు పెట్టారు. ఎవరైనా సాయం చేస్తే తమ కుమారుడిని మంచి వైద్యం చేయించుకుం టామని వేడుకుంటున్నారు. ఒక్కగానొక్క కొడుకు ఆస్పత్రిలో మాయదారి రోగంతో చికిత్స పొందుతుంటే ఆ తల్లిదండ్రుల మనోవేదన వర్ణనాతీతమని చెప్పచ్చు. అయ్యే కొడుకా నీకు ఎంత పెద్ద రోగం వచ్చిందని తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకోవడం తప్పా కనీసం మందులు కొనడానికి అనా పైసా లేని ఆ తల్లిదండ్రులు ఎవరైనా దాతలు రాకపోతరా అని రోజు ఎదురు చూస్తూనే ఉన్నారు. తమ కుమారుడికి మెరుగైన వైద్యం కోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బోనాల బాబు కవితలు వేడుకుంటున్నారు. దాతలెవరైనా బోనాల సంతోష్ సెల్ నెంబర్ 9640 884020 కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా సాయం చేసి ఆదుకోవాలంటూ కన్నీటి పర్వంతమవుతున్నారు.

యువతి అదృశ్యం

- పీఎస్‌లో ఫిర్యాదుచేసిన తల్లి

జవహర్‌నగర్, మార్చి 28 (నినాదం న్యూస్): తల్లితో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 27 వ తారీఖున బోయని అనుష్క (16) మొబైల్ ఫోన్ లోని ఇంస్టాగ్రామ్ స్నాప్ చాట్ వంటి మొబైల్ అప్లికేషన్లను అధికంగా ఉపయోగించడం వలన బోయిని అనుష్క తల్లి రాణి ఆమెను మందలించింది. దీనికి కోపంతో అనుష్క ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు అనుష్క ఆచూకీ కోసం తల్లి రాణి చుట్టుపక్కల వెతికినా బంధువుల వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన కుమార్తె క్లాస్ మేట్ అయిన అల్వాల్ నివాసి శ్రావణ్ తో తరచూ ఇంస్టాగ్రామ్ లో మాట్లాడుతుందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సీఎం రాక

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

కొడంగల్, మార్చి 28 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పట్టణంలో వెలసిన మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్ ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం 45వ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, మూడు హెల్త్ క్యాంపులు, రెండు అంబులెన్సులు, వైద్య సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణలో శానిటేషన్, బారికేడ్స్, పూర్తి ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డిలతో కలిసి సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 29 న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. స్వామి దర్శనం అనంతరం రాఘవేంద్ర గార్డెన్ ఫంక్షన్ హాలు లో సాయంత్రం ఇఫ్తార్ విందులో రాష్ట్ర ముఖ్య మంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాలులో జరిగే ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు, కుడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇఓ రాజేందర్ రెడ్డి, ఆర్‌అండ్‌బి శ్రీధర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎడి అరుజున్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ విజయ కుమార్, ముస్తాక్ యుసూబ్ సంబంధిత అధికారులు ఉన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లలో..

అప్రమత్తంగా ఉండాలి

- రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి
- డీఆర్డీఏ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్): జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతు న్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుండి 150 కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

NINADAM CINEMA

రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్

అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

రూ.700 కోట్ల బడ్జెట్‌తో..

హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గా (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకోచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

ఏండేండ్ల కిందట ఆర్ఎక్స్ 100 సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన దర్శకుడు అజయ్ భూపతి. అంచనాలు లేకుండా వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించడమే కాకుండా తొలి సినిమాతోనే నటుడు కార్తికేయని స్టార్ హీరోని చేసింది. అయితే ఆ సినిమా అనంతరం అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మహాసముద్రం ఫ్లాప్ అవ్వగా.. చాలా గ్యాప్ తీసుకుని మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తన లక్కీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా పెట్టి సినిమా తీశాడు. ప్రియదర్శి ఇందులో కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్ అయితే బాగుంటుందని దర్శకుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

మంగళవారం సీక్వెల్‌లో శ్రీలీల.?

ప్రభాస్ పెళ్లిపై..

కొత్త రూమర్స్

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే మనకు తక్కున గుర్తొచ్చే పేరు ప్రభాస్. ఆయన తోటి వాళ్లందరు పెళ్లి చేసుకొని పిల్లలతో సరదాగా గడుపుతుంటే ప్రభాస్ మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. ఆయన ఓ ఇంటివాడైతే చూడాలని తన డైహార్ట్ ఫ్యాన్స్ కలలు కంటున్నారు. అయితే ప్రభాస్ అదిగో ఇదిగో అంటున్నాడే తప్ప పెళ్లిపై ఎలాంటి ప్రకటన చేయడం లేదు. తాజాగా ప్రభాస్ పెళ్లికి సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ హల్చల్ చేస్తుంది. హైదరాబాద్ కి చెందిన ఓ బడా బిజినెస్ మెన్ కూతురిని ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడట. కృష్ణం రాజు భార్య శ్యామలా దేవి ఓ పెద్దింటి అమ్మాయిని చూసి లోలోపలే పెళ్లి పనులు మొదలు పెట్టారనే టాక్ నడుస్తుంది. ప్రభాస్ పెళ్లిపై పుకార్లు రావడం ఇదేమి కొత్త కాదు. గతంలో ఎన్నో ఇలాంటి వార్తలు బయటకు వచ్చిన అవి రూమర్స్ లాగానే మిగిలిపోయాయి. మరి ఈ వార్త కూడా రూమర్‌గానే మిగులుతుందా, లేదంటే 45 ఏళ్ల ప్రభాస్ దీనిని నిజం చేస్తాడా అన్నది చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741